లెనిన్‌కు ఘన నివాళులు

విశాలాంధ్ర- బి. కొత్తకోట: కామ్రేడ్ వీ.ఐ.లెనిన్ 100వ శత వర్ధంతి సీపీఐ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అన్నమయ్య జిల్లా సిపిఐ కార్యదర్శి పిఎల్ నరసింహులు హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూబీసోషలిజం సాధకులు, విప్లవోద్యమ నేత వీ.ఐ లెనిన్ శత వర్ధంతి సభలను ఈ నెల 21వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటున్నారని తెలిపారు. ప్రపంచ శ్రామిక ప్రజల నాయ కుడిగా పెట్టుబడి దారీ విధానాలపై అస్త్రా లు సంధించి, శ్రామిక రాజ్యు స్థాపనే లక్ష్యంగా సోషలిజం కోసం లెనిన్ కృషి చేశారని తెలిపారు. కార్మిక,శ్రామికవర్గ పక్షపాతిగా అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం లెనిన్ చూపిన బాట నేటితరం కమ్యూనిస్టులకు ఆదర్శప్రాయ మని పేర్కొన్నారు. దేశంలో బడా పెట్టుబడిదారుల -2లో

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

సోమవారం 22, జనవరి 2024 | 8 పేజీలు

జాతీయ నాస్తిక మేళాను..

జయప్రదం చేయండి

చార్వాక క్యాలెండర్, కరపత్రాల ఆవిష్కరణలో జి. ఓబులేసు పిలుపు

విశాలాంధ్ర-కడప రూరల్ : గుంటూరు జిల్లా మంగళగిరి సమీపంలోని చార్వాక ఆశ్రమంలో ఫిబ్రవరి నెల 11, 12 తేదీల్లో జరిగే 32వ జాతీయ నాస్తిక మేళాను విజయవంతం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఓబులేసు, కడప జిల్లా సిపిఐ కార్యదర్శి గాలి చంద్ర కోరారు. కడప నగరంలోని జిల్లా పరిషత్ హాలు ఆవరణలో ఆదివారం చార్వాక ఆశ్రమం క్యాలెండర్ ను, నాస్తిక మేళా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఓబులేసు మాట్లాడుతూ సమకాలీన భారత సమాజాన్ని పరిశీలిస్తే, నేడు కార్పొరేట్లను సమర్థించే బిజెపి పాలకులు మనుధర్మం ప్రచారం చేసే అసమానతలను, అన్యాయాలను నేటి రాజ్యాంగం స్థానంలో ప్రతిష్టించాలని యత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. శాస్త్ర విజ్ఞాన ప్రయోగశాలలో చారిత్రక, సామాజిక సంస్థలను కాషాయీకరణ చేస్తున్నారని దుయ్యబట్టారు. జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ మణిపూర్లో మైదాన ప్రాంతాల్లో ఉన్న గిరిజన తెగలకు వత్తాసునిచ్చి కొండ ప్రాంతాల గిరిజన తెగల వారిని సంహరిస్తున్నారని వారు వారి వారి ఆవాసాల నుండి పారిపోయేటట్లు చేస్తున్నారన్నారు. ఆ కొండల్లో దాగివున్న అపారమైన ఖనిజ సంపదను దేశంలో కుబేరులైన ఆదాని, అంబానీలకు కట్టబెట్టడానికి చేస్తున్న కుటిల ప్రయత్నమే ఇది అని వివరించారు. అన్ని రంగాలలో ప్రైవేటీకరణ మంత్రాన్ని జపిస్తూ సామ్రాజ్యవాదం గతంలో లాగా వలసలు సృష్టించుకోవడం సాధ్యం గాక ఒక కొత్త అవతారాన్ని ఎత్తిందని వివరించారు. భారత నాస్తిక సమాజం రాష్ట్ర నాయకులు పల్లవోలు రమణ మాట్లాడుతూ ప్రగతిశీల శక్తులు వీటన్నిటిని ప్రశ్నిస్తూ ప్రజల జీవితాలలో పదేపదే ప్రతీఘాత శక్తులు చొరబడటాన్ని నిరోధించే ఉద్యమాలు నడపాలని పిలుపునిచ్చారు. సృజన సామాజిక వేదిక నాయకులు శ్రీను మాట్లాడుతూ మత సంస్కృతి ప్రభావంతో మన దేశంలోని పండుగలు అన్నిటిలో దైవ భావన ప్రవేశించిందని, ఋతువుల క్రమంలో ప్రకృతి మార్పుల క్రమంలో వచ్చే పండుగలకు కూడా మత భావాలను అంటగట్టాలని విమర్శించారు. అందుకనే ప్రత్యామ్నాయ సంస్కృతిలో భాగంగా మనం -2లో

విద్యుత్ ఘాతకానికి పాడి ఆవు మృతి

విశాలాంధ్ర -సుండుపల్లె : విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కరెంటు తీగలు తగిలి మండ లంలోని ముడుంపాడు గ్రామపంచాయతీ ఆరోగ్యపురం బిడికికి చెందిన బాలాజీ నాయక్ కు పాడి అవు మృతి చెందింది. ఆదివారం ఉదయం మామిడి తోటలో మేతకు వెళ్లి ట్రాన్స్ఫార్మర్ తగిలి మృతి చెందిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. రోజుకు 16 లీటర్లు పాలు ఇచ్చే ఆవు మృతి చెందిం దన్నారు. ఆ పాడి ఆవును నమ్ముకుని జీవనం సాగిస్తున్నామని ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరారు. అయితే ఆవు మృతి పై పశుసంవర్ధక శాఖ విజయ్ కిరణ్ దృష్టికి తీసుకెళ్లగా ప్రభుత్వం నుండి ఎటువంటి నష్టపరిహారం రాదని తెలిపారు. గతంలో పాడి ఆవు చనిపోతే 30 వేల రూపాయలు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించేది. ప్రస్తుతం ఆ స్కీంను ప్రభుత్వం తొలగించినట్లు అధికారులు తెలిపారు.

నోటీసు జారీ



విశాలాంధ్ర-కడప రూరల్ : గత 45 రోజులుగా నిరవ ధికంగా పోరాటం సాగిస్తున్న అంగన్వాడీల ఆందోళనలో భాగంగా ఈనెల 22న చలో విజయవాడ కార్యక్రమానికి పోవద్దంటూ ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఉన్న సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్రకు టూటౌన్ ఎస్ఐ చంద్రశేఖర్ నోటీసు జారీ చేశారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కారానికి కృషి చేయకుండా అంగన్వాడీల ఆందోళనను పోలీసుల ఉక్కుపాదంతో అణచివేయాలని ముందస్తు నోటీసులు జారీ చేయడం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేతకాని తనానికి, నిరంకుశత్వానికి నిదర్శనం అన్నారు.

పల్లెల్లో ముందస్తు ఎన్నికల సంబరం !

జనం ముంగిటకే నేతల ఉరుకులు.. పరుగులు

జగనన్నే మళ్లీ సీఎం కావాలి అనే పేరిట వైసిపి

రా.. కదిలి రా.. అనే పేరుతో టిడిపి

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మారుతున్న రాజకీయ సమీకరణాలు

విశాలాంధ్ర -రాజంపేట: మరో 80 రోజుల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాజకీయ పార్టీలు సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచార యుద్ధాన్ని ముమ్మరం చేస్తున్నాయి.. ప్రధాన పార్టీలు ప్రచారంలో నిమగ్నం కాగా, క్షేత్రస్థాయిలో రాజకీయాలు వేడెక్కుతున్నాయి.. రానున్న ఎన్నికల ప్రజాక్షేత్రంలో తమ సత్తా చాటుకునేందుకు రాజకీయ పక్షాలు సన్నద్ధ మవుతున్నాయి.. వచ్చే ఎన్నికల్లో ప్రజల్లో ఆదరణ కోసం జనంతో మమేకమై పనిచేస్తూ మంచి గుర్తింపు ఉన్న వారికే టికెట్లు ఇస్తామని ప్రధాన రాజకీయ పక్షాలు ప్రకటించడంతో ఏడాది నుంచి నేతలు తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు.. వివిధ కార్యక్రమాల పేరుతో అధికార వైసీపీ, విపక్ష టీడీపీలతో పాటు జనసేన, బీజేపీ, కమ్యూనిస్టు పార్టీలు ప్రజల వద్దకు వెళుతున్నాయి.

రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు రాజకీయ పక్షాలు వివిధ కార్యక్రమాల పేరుతో ప్రజల వద్దకు వెళుతున్నాయి. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు వివరించేందుకు గడపగడపకు మన ప్రభుత్వం పేరుతో వైకాపా ప్రజా ప్రతినిధులు ఇంటింటికి వెళ్లి ప్రజలను పలకరించే కార్యక్రమాన్ని ఇప్పటి వరకు నిర్వహించారు. తాజాగా సామాజిక సాధికారత బస్సు యాత్రలు నిర్వహిస్తుంటే, మరో వైపు మళ్లీ ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా జగన్ మళ్లీ ఎందుకు కావాలంటే అనేకార్యక్రమాన్ని వైకాపా పెద్ద ఎత్తున చేపట్టింది. ప్రతి ఇంటికి వెళ్లి మళ్లీ జగనన్నను సీఎం చేయాలని ఆవశ్యకతను వివరిస్తూ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టారు. అలాగే అధికార పార్టీ చేసే అక్రమాలు, అరాచ కాలను, ప్రజలపై విధిస్తున్న పన్నుల భారాన్ని వివరించేందుకు బాదుడే బాదుడు కార్యక్రమంతో పాటు మహిళల కోసం ప్రత్యేకంగా రూపకల్పన చేసిన మెనీ మేనిఫెస్టోను టిడిపి నేతలు ప్రజల వద్దకు తీసుకెళ్తున్నారు. నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్ర,, చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బస్సు యాత్ర ద్వారా టిడిపి శ్రేణుల్లో జోష్ నింపిన తరుణంలో సెప్టెంబర్ 10వ తేదీన చంద్రబాబు నాయుడు ని స్కిల్ స్కాం లో ప్రభుత్వం అరెస్ట్ చేసింది. దీంతో టీడీపీ శ్రేణులు వివిధ పద్ధతుల్లో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించిన విషయం తెలిసిందే.ఇదే సమయంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జనసేన,టిడిపి పొత్తుతో ఎన్నికల్లో పోటీ చేస్తామని ప్రకటించడంతో టీడీపీ శ్రేణుల్లో జోష్ నింపింది. చంద్రబాబుకు 53 రోజుల తర్వాత ఆరోగ్య కారణాలతోమధ్యంతర బెయిల్ వచ్చింది. మళ్లీ టీడీపీ శ్రేణులు మీ భవిష్యత్తుకు గ్యారంటీ హామీ ఆ పత్రాలను ఇంటింటికి వెళ్లి పంపిణీ చేస్తున్నాయి. మరోవైపు అధ్వాన రహదారులు, ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి వచ్చేలా జనసేన కార్యక్రమాలను నిర్వహించింది. అయితే టీడీపీ, జనసేన పొత్తు ప్రకటన అనంతరం జనసేన నాయకులలో వేగం పెరిగింది. మరోవైపు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, రాష్ట్రంలో సక్రమంగా అమలు జరగడం లేదంటూ, ప్రజా సమస్యలపై అడపా దడప బిజెపి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. వామపక్షాలు ప్రజా సమస్యలపై ఆందోళనా కార్యక్రమాలు, బస్సు యాత్రలు, ప్రచార జాతాలు నిర్వహిస్తూ తన ఉనికిని చాటుకునేందుకు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నాయి. గత సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి కడప జిల్లాలో ఉన్నటువంటి 15 స్థానాల్లో వైకాపా విజయకేతనం ఎగురవేసింది. అంతేకాకుండా కార్పొరేషన్, మున్సిపల్, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో వైకాపా విజయదుందుభి మోగించింది. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కూడా జిల్లాలో క్లీన్ స్వీప్ చేసేందుకు ఇప్పటి నుంచే వ్యూహాత్మకంగా వైకాపా పావులు కదుపుతోంది. అయితే అధికార వైకాపా చెక్ పెట్టి రానున్న ఎన్నికల్లో పూర్వవైభవాన్ని పొందేందుకు టిడిపి కూడా ప్రజాక్షేత్రంలో దూకుడు పెంచింది.

నవరత్నాలపై వైసీపీ గంపెడాశలు: నవరత్నాలతోనే ప్రజలు వైకాపా ప్రభుత్వం వైపు ఉంటున్నారని సీఎం జగన్మోహన్ రెడ్డి మొదలుకుని మంత్రులు, శాసనసభ్యులు -2లో

ఆంజనేయులు, బందెల ఓబయ్యలకు సిపిఐకి సంబంధం లేదు

సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఉండిన కె. ఆంజనేయులు తన వ్యక్తిగత కారణాలవల్ల పార్టీకి రాజీనామా ఇవ్వడంపై జిల్లా పార్టీ కార్యవర్గం, కౌన్సిల్ చర్చించిన పిమ్మట రాజీనామాను ఆమోదించడం జరిగింది. అతనితో పాటు బందెల ఓబయ్యను ఆర్థిక అరాచకత్వానికి పాల్పడుతున్న ప్రొద్దుటూరు గంజికుంట నాగరాజు, రంగం అనే స్వతంత్ర సంఘం ఏర్పాటు చేసుకున్న లక్ష్మీనారాయణ, బద్వేల్ జకరయ్య, పార్టీ నిబంధనకు విరుద్ధంగా వ్యవహరించిన తొండూరు మురళి లను పార్టీ నుండి తొలగించడం జరిగింది. వివిధ పేర్లతో వీరు చేసే కార్యక్రమాలకు సిపిఐ కి ఎలాంటి సంబంధం లేదని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని వారు కోరారు.

22వ వార్డులో కులగణన

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలోని 22 వ వార్డు పరిధి లో ఆ వార్డు కౌన్సిలర్ లక్ష్మిభార్గవి ఆధ్వర్యంలో ఆదివారం కులగణన నిర్వహించారు. లక్ష్మిభార్గవి మాట్లాడు తూ ప్రజాహి తం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కులగణన చేపట్టిందన్నారు. ఈ క్రమంలో పౌరుల సమాచారం, దేశ విధాన రూపకల్పం తదితర అంశాలకు కులగణన ఎంతో ఉపయోగపడు తుందన్నారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తదితర అంశాలు తెలుసుకోవడంతో పాటు అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందిం చేందుకు కులగణన తోడ్పతుందన్నారు. కార్యక్ర మంలో సంక్షేమ కార్యదర్శి దామోదర్, వాలంటీరు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

లెనిన్‌కు ఘన నివాళులు

(మొదటి పేజీ తరువాయి) అనుకూల పాలన సాగుతోందన్నారు. పాలకుల వత్తాసుతో కార్పొరేట్ శక్తులు ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని విమ ర్శించారు.విచ్చలవిడిగా శ్రమదోపిడీ జరుగుతోందని పేర్కొన్నారు.పోరాడి సాధించుకున్న హక్కులు హరించబడుతున్నాయని, నిర్బంధం,నిరంకుశ విధానాలు అమలవుతున్నాయని మండిపడ్డారు.ఈ తరుణంలో శ్రమశక్తిని, కార్మిక,ప్రజా హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అందుకోసం లెనిన్ పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శం అన్నారు. అలాగేసాంబశివ,మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుమిత్రమ్మ,నియోజకవర్గపు కార్యదర్శి యస్.మనోహర్ రెడ్డి లు మాట్లాడుచూలీకరోనా సమయంలో లక్షలాది పరిశ్రమలు మూతపడ్డాయని, కార్మికులను ఆదుకోవడంలో మోడీ వైఫల్యం చెందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు బి.వేణుగోపాల్ రెడ్డి,యస్.సలీంబాషా లు, ఏఐటిసి మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎం.అష్రఫ్ అల్లి,యస్.తంబయ్యశెట్టి లు, సీనియర్ నాయకులు ఎస్.బషీర్ ఖాన్, హెచ్.షమీముల్లా,జి. రఘునాథ్, ఎస్.ఎం.డి.షఫీ, గంగులప్ప, నారాయస్వామి,కే.బాలకృష్ణ,గఫూర్ ఖాదర్ బాషా, ఆదినారాయణ, అలివేలమ్మ,రామాంజి, మరియు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

భవన కార్మిక సంఘం మహాసభలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-వేంపల్లె: వైయస్సార్ జిల్లా ప్రొద్దుటూరు పట్టణంలో ఈనెల 28, 29 తేదీలలో భవన కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న 5 వ మహాసభలను విజయ వంతం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు రామాం జనేయులు, ప్రధాన కార్యదర్శి చల్లా బాలాజీ, ఉపాధ్యక్షుడు దస్తగిరిలు కోరారు. ఆదివారం వేంపల్లెలో మహాసభలకు సంబందించిన కరపత్రాల ను వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప జిల్లాలో భవన నిర్మాణ కార్మిక సంఘం 1996లో స్థాపించడం జరిగిందన్నారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి నూతన ఇసుక విధానం పేరుతో ఇసుక కొరత ఏర్పడిందని చెప్పారు. సంక్షేమ బోర్డు నుంచి రావాల్సిన క్లయిమ్స్ అన్నిటిని అపే యడం దారుణమన్నారు. భవన నిర్మాణ కార్మికుల కు సంక్షేమ ఫలాలు అన్నిటిని సంక్షేమ ద్వారానే అందించాలని .ప్రమాదవశాత్తు మరణించిన వారికి రూ.7 లక్షల పరిహారం చెల్లించాలన్నారు. 55 సంవత్సరాలు నిండిన కార్మికులకు పెన్షన్లు సౌకర్యం కల్పించాలని తెలిపారు. రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు వెంటనే పునరుద్ధరించి బోర్డు కార్యకలాపాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు రమేష్ బాబు, బత్తల చలపతి, చిన్న టోపి, సిద్దయ్య, బాష, సుబ్బయ్య పాల్గొన్నారు.

ఐదోరోజు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవలు

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండలం ఇప్పట్ల గ్రామంలో చేపట్టిన ఎన్ ఎస్ఎస్ వాలం టీర్లసేవలు ఆదివారం ఐదోరోజు కొన సాగాయి. పులివెం దుల లోని "ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల'కు చెందిన నాల్గొవ సంవత్సర ఎన్.ఎస్. ఎస్ వాలంటీర్లు "జాతీయ సేవ పథకం"లో భాగం గా ఏడు రోజుల పాటు అనగా 17 జనవరి నుండి 23 జనవరి వరకు లింగాల మండలంకు చెందిన ఇప్పట్ల గ్రామంలో 'ప్రత్యేక శిభిరాన్ని' నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో పశువైద్య శిబిరం తో పాటు ఎయిడ్స్‌పైన అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఈ సందర్భంగా పశువులకు గాలికుంటు టీకాలు, పి.పి.ఆర్ టీకాలు, ఎఫ్ అండ్ డి టీకాలు, నట్టల నివారణ మందు, కొన్ని గర్భ నిర్ధారణ పరీక్షలు, మరికొన్ని జనరల్ కేసస్ పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణి చేసారు. గ్రామస్తుల అడిగిన కొన్ని పశు వ్యాధి సమస్యలకు పశు వైద్యులు పరిష్కార మందిం చారు. అనంతరం ఎయిడ్స్ వ్యాధి మీద ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్.ఎస్.బేగ్ గారి మార్గదర్శకత్వంలో నిర్వహించినట్లు జాతీయ సేవ పథకము కార్యక్రమ అధికారి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, కళాశాల జాతీయ సేవ పథకము కార్యక్రమ అధికారులైన డాక్టర్ నివేదిత మరియు శ్రీమతి నజ్మా, అధ్యాపకులు డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ రాజశేఖర్ మరియు నాల్గొవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, కళాశాల సిబ్బంది, పశువైద్య సహాయకులు మహమ్మద్ యూనస్, సుబ్బరాయుడు, దనుంజయ రెడ్డి, నరేంద్ర, నరేష్ బాబు పాల్గొన్నారు.

...జయప్రదం చేయండి

(మొదటి పేజీ తరువాయి) జరుపు కుంటున్న మేడే, అక్టోబర్ విప్లవం లాంటి వాటికి తోడుగా దేశీయ సంస్కృతిలో భాగంగా నాస్తిక మేళాను ఆచరణలో పెడుతున్నామని వివరించారు. ప్రతి ఏడాది ఫిబ్రవరి రెండవ శనివారం, ఆ తర్వాత రోజు ఆదివారం ఈ నాస్తిక మేళాను ప్రసంగాలతో, కథలతో, పాటలతో నిర్వహించుకుంటున్నామని వివరిం చారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి చిన్నం పెంచలయ్య, రాష్ట్ర నాయకులు సుబ్బు, గురప్ప, సూరి, సిపిఐ నగర కార్యదర్శి వెంకట శివ, బాదుల్లా, రైతు సంఘం కడప జిల్లా అధ్యక్షులు ఎంవి సుబ్బారెడ్డి, సావంత్ సుధాకర్ , ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు వలరాజు పాల్గొన్నారు.

లెనిన్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఒక విప్లవకార పార్టీకి ఉండాల్సిన మార్గ నిస్తు సిద్ధాంతం ఆచరణను ముందుకు తీసుకుపోవటంలో లెనిన్ ఎంతో కృషి చేశారని కొండా పాలకొండయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొండా సుబ్బయ్య అన్నారు. లెనిన్ శత వర్ధంతి సందర్భంగా లెనిన్ చిత్రపటానికి కొండా సుబ్బయ్య పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో షేక్ రాయల్ కరిముల్లా సి పి ఎం జిల్లా కమిటీ సభ్యులు అన్వేష్ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

అద్భుత ఆధ్యాత్మిక నిర్మాణం అయోధ్య రామ మందిరం: బిజెపి

విశాలాంధ్ర-వేంపల్లె: అద్భుత ఆధ్యాత్మిక నిర్మాణం అయోధ్య రామ మందిరం అని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాడి హరిప్రసాద్ కొనియాడారు. పులివెందుల నియోజకవర్గం వేంపల్లిలో ఆదివారం ఆయన వేంపల్లిలో వెలసిన రామాలయాలకు బీజేపీ నాయకులతో కలసి పట్టు వస్త్రాలు అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 500 సంవత్సరాల రామభక్తుల కల ఈ నెల 22వ తారీకున నెరవేరబోతుందన్నారు. దేశ ప్రజందరూ దీపావళి నిర్వహించాలని కోరారు. ప్రతి ఒక్కరూ రేపటి రోజున స్వామి వారి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ప్రసార మాధ్యమాల ద్వారా వీక్షించి అక్షింతలను తలపై చల్లుకోవాలని కోరారు. అదేవిధంగా సాయంత్రం 6 గంటలకు ప్రతి ఇంట్లో 5 దీపాలు వెలిగించి దీపావళి నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు పి సుస్మా, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం ప్రసాద్ రెడ్డి, దొంతు సుమన్, సురేష్,నాగ పవన్ తదితరులు పాల్గొన్నారు.

రామాలయాలకు పట్టువస్త్రాలు

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండల పరిధిలోని అన్ని రామాలయాలకు పట్టువస్త్రాలను అందజేశారు. 140కోట్ల భారతీయుల ఆకాంక్ష నెరవేరేలా సోమవారం అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవం పురస్కరించుకుని సంప్రదాయబద్ధంగా పట్టువస్త్రాలను పంపిణీ చేశారు. మాజీ మంత్రి ఆదినారాయణరెడ్డి సహకారంతో జిల్లా వ్యాప్తంగా ఉన్న రామాలయాలకు ఈ పట్టువస్త్రాలను అందజేసినట్లు బిజెపి సీనియర్ నేత తేరా మహేశ్వరరెడ్డి ఈ సందర్భంగా వెల్లడించారు. సోమవారం రోజున పౌరులందరూ రామమందిరం ప్రతిష్ఠాపన సందర్భంగా పండుగ చేసుకోవాలని ఆయన కోరారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఆదివారం మండలంలోని పోలింగ్ కేంద్రాలకు మౌళిక వసతులు ఉన్నాయా లేవా అని అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి (ఏఇఆర్ఓ) తహశీల్దార్ బి రామమోహన్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు .కోడూరు టౌన్ తహశీల్దార్ కార్యాలయం పక్కనే ఉన్న రైతు భరోసా కేంద్రాన్ని, చియ్యవరం గ్రామపంచాయతీలోని మొల కలపోడు గ్రామ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పార్లమెంట్, శాసనసభ కు ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ కేంద్రాల లోకేషన్, రూట్ మ్యాప్ తదితర అంశాలకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లు పై క్షుణ్ణంగా పరిశీలించారు.పోలింగ్ కేంద్రాలకు మౌళిక వసతులు విద్యుత్, త్రాగునీరు, కిటికీలు, తలుపులు పరిశీలించారు. వర్షం వస్తే ఎమైనా ఇబ్బందులు ఎదురౌతాయా అనే అంశాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పరిశీలించారు. బ్యాలెట్ బాక్సులు తీసుకురావడానికి, తీసుకువెళ్ళడానికి ఆర్టీసీ బస్సులకు రోడ్డు సౌకర్యం బాగా ఉందా లేదా అండర్ బ్రిడ్జీలు ఉన్నాయా ఉంటే దాని వలన ఆటంకాలేమైనా ఏదురౌతాయా అనే అంశాలపై దృష్టి సారించారు.మండలంలో మొత్తం 74 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి వెంట ఎలక్షన్ డిప్యూటీ తాసిల్దారు ఎ.శిద్దేశ్వరరావు తదితరులు పాల్గొని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.

పల్లెల్లో ముందస్తు ఎన్నికల సంబరం

(మొదటి పేజీ తరువాయి) విశ్వసిస్తున్నారు. నవరత్నాలతో ప్రజలు వైకాపాకు అండగా ఉంటున్నారని భావిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో ఎలాంటి మొహమాటాలకు తావు లేకుండా శాసనసభ్యుల నియోజకవర్గంలో పనితీరు, ప్రజల్లో ఉన్న ఆదరణ సర్వే ఆధారంగా టికెట్లు ఇస్తానని ఇప్పటికే పలు దఫాలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. వివిధ కార్యక్రమాల ద్వారా ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యులకు అందుతున్న సంక్షేమ పథకాల లబ్దిని వివరిస్తూ ప్రభుత్వానికి మద్దతుగా ఇవ్వాల్సిన ఆవశ్యకతను వివరించాలని జగన్మోహన్ రెడ్డి ఆదేశించారు. నియోజక వర్గాలలో వివిధ కార్యక్రమాల అమలు తీరును నిఘా వర్గాలతో పాటు, సర్వేల టీం తో పాటు పార్టీ వర్గాల నుంచి ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నివేదికలు తెప్పించుకుంటున్నారు. ఆ నివేదిక ఆధారంగా తరచూ శాసనసభ్యులతో" సమావేశమై దిశానిర్దేశం చేసి గెలుపు గుర్రాలకే ప్రాధాన్యం ఇస్తున్నారు. మరోవైపు ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలపై పోరాటం చేసి ప్రజలకు దగ్గరైన వారికే టికెట్లు అంటూ టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు స్పష్టం చేస్తున్నారు. సర్వే ఆధారంగానే టికెట్లు ఇస్తానంటూ చెప్పుకొచ్చారు. గత నాలుగున్నర సంవత్సరాల వైకాపా పాలనలో అభివృద్ధి నిల్, కేవలం బటన్ నొక్కుడు, గ్రామాల్లో అభివృద్ధి నిల్ రోడ్లు, డ్రైనేజీలులేవు, అభివృద్ధి లేక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై టిడిపి నాయకులు కార్యక్రమాలను నిర్వహించారు. కేవలం గ్రామాల్లో నిర్మించిన సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాలనే ప్రభుత్వం అభివృద్ధిగా చెప్పుకుంటోందనీ,పట్టణాల్లో ప్రజలపై ఆస్తి, చెత్త పన్ను పెంపును వద్దే వద్దన్నా లెక్కచేయకుండా పన్నులు పెంచేసారని ప్రజలకు తెలియజేస్తున్నారు. దీంతో పాటు ఆర్టీసీ బస్సు చార్జీలు, కరెంట్ చార్జీలు పోయాయని, డీజిల్, పెట్రోల్ ధరల పెంపుతో నిత్యావసర వస్తువుల ధరలు మండిపోతున్నాయని ప్రజల్లో చైతన్యాన్ని తీసుకున్నారు. ఈ సమస్యలను వివరించేందుకు టీడీపీ క్షేత్రస్థాయిలో ప్రజలలోకి వెళ్లిపోతోంది. వివిధ కార్యక్రమాల ద్వారా ప్రధాన రాజకీయ పక్షాలు క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకు వెళుతుండటంతో రాజకీయాలు రోజురోజుకు వేడెక్కుతున్నాయి.

జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు పట్టణంలోని పెప్పీ గ్రౌండ్స్ లో గణేష్ రాయల్స్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను మైదుకూరు అర్బన్ సీఐ మస్తాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీర దృఢత్వానికి అవసరమని తెలిపారు. క్రీడాకారులు గెలుపు ఓటములు సాధారణం అని, క్రీడల్లో పట్టుదలతో రాణించాలని తెలిపారు. ఈ టోర్నమెంట్లో 36 జట్లు పాల్గొన నున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మొదటి బహుమతి 50 వేల 16 రూపాయలు, రెండవ బహుమతి 30 వేల 16 రూపాయలు, ఇస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎస్సై రమణ, టిడిపి నాయకులుపాశం మారుతి, లాయర్ కామనురు శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

షర్మిలమ్మ పర్యటన విజయవంతం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు మాట్లాడుతూ పిసిసి అధ్యక్షురాలు షర్మిలమ్మ పర్యటన విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి కమలాపురం ఎమ్మెల్యే ఉలిక్కిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఒక వటవృక్షం లాంటిదని వైయస్ఆర్సీపీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు బిఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చిన వారేనని ఈ సందర్భంగా ఆయన జ్ఞాపకం చేశారు .కాంగ్రెస్ పార్టీ ద్వారా చింతకొమ్మదిన్నె జడ్పిటిసి, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు మరియు కడప మేయర్ పదవులు అలంకరించిన ప్రస్తుత కమలాపురం వైఎస్ఆర్పి శాసనసభ్యులు పి.రవీంద్రనాథ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మీద చేసిన కామెంట్ ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. నగర కాంగ్రెస్ అధ్యక్షులు విష్ణు ప్రీతమ్ రెడ్డి మాట్లాడుతూ పిసిసి అధ్యక్షురాలు షర్మిల మరో పది రోజుల్లో కడప జిల్లా పర్యటనకు వస్తారన్నారు. అప్పుడు ప్రతి ఒక్క కార్యకర్తలతో కలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ పొట్టి పార్టీ చంద్రశేఖర్ రెడ్డి, పిసిసి మైనార్టీ ఉపాధ్యక్షులు మహమ్మద్ అలీ ఖాన్, ధ్రువ కుమార్ రెడ్డి, పాలగిరి శివ, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు అన్ని రంగాల్లో తగిన ప్రాధాన్యత కల్పించాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని నేక్ నామ్ఖాన్ కళాక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బీసీ గర్జన సభ నిర్వహించారు. తొలుత బీసీ నాయకులు అంబేద్కర్, జ్యోతిరావుపూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుడం రెడ్డి బాబు మాట్లాడుతూ తాము నిర్వహిస్తున్న బీసీ గర్జనకు అధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ప్రస్తుత పాల కుల తీరుతో రాష్ట్ర ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఒకవైపు ఉద్యోగాలు, మరోవైపు ఉపాధి లేక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. బీసీలకు అన్ని విధాల ఆదుకునే వారికి తమ మద్దతు ఉంటుందని, అలాకాని పక్షంలో బీసీ వర్గాలే ప్రత్యక్ష ఎన్నికల బరిలో ఉంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో బీసీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

చంద్రమౌళి మృతికి నివాళులర్పించిన టీడీపీ నేత ప్రసాద్

విశాలాంధ్ర -సుండుపల్లె : సుండుపల్లె మాజీ హోంగార్డ్ చంద్రమౌళి మృతి తీరని లోటు అని తెదేపా నేత టిటిడి మాజీ పాలక మండలి సభ్యుడు సుగవాసి ప్రసాద్ బాబు తెలిపారు. రాయ వరం గ్రామపంచాయతీ కుదుము వాండ్ల పల్లెకు చెందిన చంద్రమౌళి (47) అనారోగ్యంతో మృతి చెందడంతో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ఆశాలను మెడికల్ ఉద్యోగులుగా గుర్తించాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఆశా కార్యకర్తలను మెడికల్ ఉద్యోగులు గుర్తించి పర్మినెంట్ చేయాలని, అంతవరకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని ఏపీ ఆశా వర్కర్స్‌యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్.శాంతి ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఆదివారం పట్టణంలోని స్థానిక పద్మశాలీయ కళ్యాణమండపంలో ఏపి ఆశా వర్కర్ యూనియన్ జిల్లా స్థాయి సదస్సు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కామ్రేడ్ శాంతమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శాంతి మాట్లాడుతూ 18సంవత్సరాలుగా ఎలాంటి ఉద్యోగ భద్రత, కనీస వేతనము, సాధారణ సెలవులు, మెటర్నిటీ సెలవులు లేకుండా ప్రభుత్వాలు వెట్టిచాకిరి చేయించుకుంటున్నాయని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా సుప్రీంకోర్టు గైడ్‌లెన్స్ ప్రకారం కనీసవేతనం రూ.26వేలు, ఉద్యోగభద్రత, సామాజిక భద్రత, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు, రూ.10వేల పెన్షన్, గ్రాట్యుటీ ఇవ్వాలని, మెడికల్ ఉద్యోగులుగా గుర్తించి పర్మినెంట్ చేయాలని, ఏదైన కారణం చేత ఆశా కార్యకర్త మరణించిన ఎడల రూ.10లక్షల ప్రమాదభీమా సౌకర్యం చెల్లించి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్‌చేశారు. ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పి.సుబ్బరాయుడు, జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్‌లు మాట్లాడుతూ అకాల పనిలో 14యాప్‌లతో 26 రకాల పనిపెంచి సాఫ్ట్ వేర్ ఉద్యోగులతో పోటి పెట్టిస్తారా ఏంటని ఎద్దేవా చేశారు. 5సం వత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న టీఏ, డీఏ, లెప్రసీ, మలేరియా, కరోనా అలవెన్స్ మొత్తాలను తక్షణం చెల్లించాలని, ఖాళీగా ఉన్న ఆశా కార్యకర్తల పోస్టులను భర్తీచేయాలని డిమాండ్‌చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌చేశారు. ఆశా వర్కర్ల శ్రమను పీల్చి పిప్పి చేస్తూ 20లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ ఏమైందని ఆశలకు ఎందుకు కనీసవేతనం ఇవ్వలేదని ప్రశ్నించారు. శ్రామిక మహిళలు అయిన ఆశలు మానవహక్కుల ఉల్లంఘనపై పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. సమాజంలో తల్లిబిడ్డ సంరక్షణ కోసం శ్రమించి పనిచేస్తున్నారని అన్నారు. ఈ సదస్సుకు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీరాములు, జిల్లా నాయకులు చంద్రశేఖర్, ఏపి ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే.కల్పన, జిల్లా నాయకులు సునంద, అమ్ములు, రమణమ్మ, మంజులవాణి, వరలక్ష్మి, అనసూయ, శోభారాణి, సరళ, కరుణామని, శ్రీదేవి, లలితాదేవి, ఏఐటీయూసీ పట్టణ నాయకులు హరి, నారాయణ, మూర్తి, మున్సిపల్‌కార్యదర్శి మధు, ఏఐవైఎఫ్ పట్టణ కార్యదర్శి అనిమేల దస్తగిరి, ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

వైసీపీ గెలుపే లక్ష్యం : మేడా

విశాలాంధ్ర -సుండుపల్లె : సుండుపల్లి మండలంలోని సొంరంవారిపల్లి పంచాయతీ పాపన్నగారిపల్లిలో మారమ్మ అమ్మవారి మొక్కుబడి సందర్భంగా జలగం వెంకట రమణ ఆహ్వానం మేరకు రాజంపేట శాసన సభ్యులు మేడా మల్లికార్జున రెడ్డి,హాజరైయరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ గెలుపే లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు పనిచేయాలన్నారు వీరితో పాటు వైసీపీ మండల కన్వీనర్ రామస్వామి రెడ్డి,మంత్రి శివారెడ్డి , బాబు రెడ్డి, చింటూ రెడ్డి, రామాంజల్ రెడ్డి, నాగార్జున రెడ్డి, వాసుదేవరెడ్డి,ఇస్మాయిల్ , ముడుగు బాబు రెడ్డి, నారాయణరెడ్డి,మోహన్ రెడ్డి, రాజంపేట ప్రభుత్వ హాస్పిటల్ డైరెక్టర్ హస్తవరం ఉమామహేశ్వర్ రెడ్డి, శివరామరాజు, వెంకటేశ్వర్ రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

సుండుపల్లెలో అన్నదానం, వస్త్ర దానం

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె అయోధ్యలో రామ మందిరం ప్రారంభం సందర్భంగా సుండుపల్లెలో వస్త్ర దానం, అన్నదాన వంటి బృహత్తర కార్యక్రమాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లు శివారెడ్డి, మల్లు చంద్రమ్మతో పాటు కుటుంబ సభ్యులు, కుమారులు డాక్టర్ మల్లు చెన్నారెడ్డి,డాక్టర్ వెంకట సుబ్బారెడ్డి,మల్లు సత్యనారాయణ రెడ్డి,కూతురు శివరంజనిరెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జరుగుతుంది. మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవలన్నారు. మండల కేంద్రానికి సమీపంలోని బైరాగుట్ట శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు,అయోధ్యలో శ్రీ రాముని విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా వేయి మందికి పైగా వస్త్రాదానం, అన్నదానం,నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

టిడిపి ఆధ్వర్యంలో భవిష్యత్తు గ్యారెంటీ

విశాలాంధ్ర-బద్వేల్ : అభిమానం ఉప్పొంగింది పసుపు జెండా రెపరెపలాడింది టిడిపి శ్రేణులు నేతలకు అఖండ స్వాగతం పలుకుతూ బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం మండలంలోని వనంపులుపంచాయతీ, బాలాయపల్లి ఎస్సీ కాలనీలలో విస్తృతంగా పర్యటించారు. ఆదివారం బద్వేల్ మండల సమన్వయకర్త జివి సుబ్బారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రవిల ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో ఇంటింటి ప్రచారం తిరుగుతూ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. అనంతరం ప్రజల సమస్యలు తెలుసుకుంటూ దోపిడీ ప్రభుత్వానికి చమర గీతం పాడాలని ప్రజలకు పిలుపునిచ్చారు. 2024 ఎన్నికల్లో బద్వేల్ నియోజకవర్గంలో పసుపు జెండా రెపరెపలా దేందుకు సహకరించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మస్యం రామిరెడ్డి, పొకల సుబ్బారెడ్డి బ్రహ్మయ్య, జయరాం రెడ్డి రఘురాం రెడ్డి, నారాయణరెడ్డి, మల్లికార్జున్ రెడ్డి సుబ్బరాయుడు, పాల్గొన్నారు.

టీడీపీలో బీసీలకు పెద్ద పీట

"జయహో బీసీ"సమావేశంలో బత్యాల

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : తెలుగుదేశం పార్టీ బీసీలకు పెద్దపీట వేసిందని ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు ఆదివారం రాజంపేట నియోజకవర్గం ఒంటిమిట్టలోని బిసి నాయకులతో మాధవరం వద్ద ఉన్న శ్రీ కనకదుర్గా కళ్యాణ మండపం నందు జయహో బీసీ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ బీసీ నాయకులు, ప్రజలను శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో బత్యాల మాట్లాడుతూ బీసీ ప్రజలు శ్రమజీవులని, చారిత్రకంగా గాని, వారసత్వపరంగా గాని ఆర్థిక వనరులు లేక కుల వ్యవస్థ వల్ల వారు అణచివేయబడ్డారని అన్నారు. ప్రజల కోసం పోరాడిన జ్యోతిరావు పూలే స్ఫూర్తితో తమతోనే ప్రగతి సాధ్యమని నమ్మి బీసీల ఎదుగుదలే పార్టీ భావజాలంగా నాటి ఎన్టీఆర్ నుంచి నేటి చంద్రబాబు వరకు గత 40 సంవత్సరాలుగా టీడీపీ కృషి చేస్తోందని తెలిపారు. భవిష్యత్తుకు గ్యారెజీలో భాగంగా దేశంలోనే మొదటి సారిగా "బీసీలకు రక్షణ చట్టం" తెచ్చి వారికి అన్ని విధాలుగా అండగా నిలవాలని తెలుగుదేశం పార్టీ నిశ్చయించుకుందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక బీసీలను అన్ని విధాలుగా అణచివేతకు గురి చేశారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో గత 25 ఏళ్లుగా 34 శాతంగా ఉన్న బీసీల రిజర్వేషన్ ను 24 శాతానికి తగ్గించి 16,800 రాజ్యాంగబద్ధ పదవులు బీసీలకు రద్దు చేశారని తెలిపారు. ఈ ప్రభుత్వంలో 75 మందికి పైగా బీసీ నాయకులు హత్య చేయ బడ్డారని, 2540 మంది దాడులకు గురయ్యారని, 26,000 మంది బీసీలపై అక్రమ కేసులు బనాయించారని అన్నారు. 70 వేలకు పైగా బిసి బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయలేదని, 13 బీసీ భవనాలకు కూల్చివేతకు పాల్పడ్డారని ఆరోపించారు. నాటి టీడీపీ హయాంలో బిసి పోస్ట్ మెట్రిక్ విద్యార్థులకు స్కాలర్షిప్పులు, ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ, కులవృత్తులు వారికి 90 శాతం సబ్సిడీతో పనిముట్లు పంపిణీ, బీసీ కార్పొరేషన్ల ద్వారా రుణాలు, చంద్రన్న పెళ్లి కానుక, తల్లి-బిడ్డ ఎక్స్‌ప్రెస్, చంద్రన్న బీమా వంటి పథకాలను అందజేసి బీసీలకు వెన్నుదన్నుగా టీడీపీ నిలిచిందని తెలిపారు.రానున్న ఎన్నికలలో బీసీలు ఐక్యమై వైసీపీని బంగాళాఖాతంలో కలిపి బీసీల ప్రగతికి తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల బీసీ నాయకుడు, స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ ఎస్‌వి రమణ, మండల టీడీపీ అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, రాజంపేట నియోజ కవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు మీనుగ వెంకటరమణ, టీడీపీ ఉపాధ్యక్షులు మౌలాలి, సిద్దవటం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కొత్తపల్లె ఆంజనేయులు, కొత్తపల్లె వెంకటయ్య, రాజంపేట నియోజకవర్గం రైతు ఉపాధ్యక్షుడు తుమ్మలకుంట ఈశ్వరయ్య, డాక్టర్ జిలానీ, నామాల వెంకటసుబ్బయ్య, ఆలూరు వెంకట సుబ్బయ్య, వీరాంజనేయులు రెడ్డి, రోశయ్య, మండల బీసీ సెల్ నాయకులు తమ్మిశెట్టి అయ్యవారయ్య, బూర్సు శీను, బత్తల సురేష్, అనుపాటి సుబ్బరామయ్య, కొత్తమాధవరం బీసీసెల్ నాయకుడు పాటయ్య, దున్నూతల లక్ష్మీరెడ్డి, గొల్లపల్లె మాజీ సర్పంచ్ శెట్టిపల్లె నరసింహులు, రాచపల్లె బాబయ్య, ఉన్నం కిరణ్‌స్వామి, పామూరు సుబ్రమణ్యం, మామిళ్ల ఈశ్వరయ్య, అంగడాల వెంకటసుబ్బయ్య, మోదగల పెంచలయ్య, పాల్గొన్నారు.

టికెట్టు కోసం నాపై నిందలు వేయడం సరైంది కాదు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరులో ప్రజాసమస్యలు, అభివృద్ధిపై మాట్లాడని మాజీ ఎమ్మెల్యే వరద, ప్రవీణ్‌కుమార్ రెడ్డి కేవలం తెలుగుదేశం పార్టీ టికెట్ కోసం తనపై అపధ్దాలు మాట్లాడటం నిందలు మోపడం సరైంది కాదని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి అన్నారు. ఎర్రగుంట్ల రోడ్డులోని రెడ్డి కళ్యాణమండపంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్నందున కేవలం అధికార పార్టీ ఎమ్మెల్యేపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ప్రొద్దుటూరులో ఇటీవల బంగారు కొనుగోలు చేసేందుకు వచ్చిన వారిని పోలీసులు సోదా చేసి వారి వద్దఉన్న డబ్బు సీజ్ చేశారని, అలాగే వ్యాపారస్తులు భయభ్రాంతులకు గురి అవుతున్నారని వరద, ప్రవీణ్‌రెడ్డి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజల డబ్బులు, వ్యాపారస్తుల డబ్బులు పోలీసులు సీజ్ చేయడం ఏమిటని, వ్యాపారస్తులకు మద్దతుగా తాను ఆందోళన చేపట్టడం జరిగిందన్నారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు పోలీసులు సోదాలు నిర్వహించి డబ్బులు సీజ్ చేశారని, కేవలం ఒక్క ప్రొద్దుటూరులోనే కాకుండా జమ్మలమడుగులో రూ.43లక్షలు, మైదుకూరులో కోటి 35లక్షలు, బద్వేలులో రూ.45లక్షలు, పులివెందులలో రూ.48లక్షలు, కడపలో 60లక్షలు, కమలాపురంలో రూ.35లక్షలు, ప్రొద్దుటూరులో 65లక్షలు పోలీసులు సీజ్ చేశారని గుర్తుచేశారు. మరి ఏడు నియోజికవర్గాలలో డబ్బులు సీజ్ చేయమని నేనే చెప్పానా లేక ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు జరిగిందా అని ఆయన ప్రశ్నించారు. ప్రొద్దుటూరులో వ్యాపారస్తులు, ప్రజల డబ్బులు సీజ్ చేయడం బాధాకరం అయినప్పటికి మంగళవారం డీజీపిని కలిసి పరిస్థితిని వివరిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు, ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ మురళీ, వైకాపా రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, కౌన్సిలర్ వరికూటి ఓబుల్‌రెడ్డి, దేవి ప్రసాద్‌రెడ్డి, ఓబయ్యాయాదవ్, కొండయ్య, ఆదినారాయణరెడ్డి పాల్గొన్నారు.

షర్మిల రాకతో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహం

విశాలాంధ్ర–వేంపల్లె: ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల రాకతో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహం నింపింది. ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా పగ్గాలు చేపట్టిన తర్వాత తొలిసారిగా సొంత జిల్లాకు రావడంతో ఆ పార్టీ వర్గీయుల ఆనందాలకు అవధుల్లేకుండా పోయాయి. శనివారం కడప విమానాశ్రయం చేరుకోగానే విశేష సంఖ్యలో ఆ పార్టీ అగ్రశ్రేణి నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అటు నుంచి ఆ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పాదయాత్ర చేయడం ఎంతో ఉత్సాహం కనిపించింది. అంతేగాక ఇడుపులపాయ జనసంద్రంగా మారింది. కిక్కిరిసిన అశేష జనవాహినీ మధ్య ఆమె తండ్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి నివాళులు అర్పించింది. షర్మిల పర్యటనకు విచ్చేసిన జనాలను చూసి వైసీపీ, టీడీపీ, జనసేన, బిజెపి నాయకులకు దడ పుట్టిందని ఆ పార్టీ వర్గీయులు చెప్పకనే చెబుతున్నారు. రానున్న ఎన్నికల్లో కడప జిల్లాలో అన్ని పార్టీలను ఓడించి కాంగ్రెస్‌ను గెలిపిస్తామని ఆ పార్టీ నాయకులు అమర్‌నాథరెడ్డి, ఉత్తన్న, తిరుపాల్‌రెడ్డి తదితరులు ఈ సందర్భంగా వెల్లడించారు.

ఒంటికాళ్లపై నిలబడి అంగన్వాడీల నిరసన



విశాలాంధ్ర–రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఎదుట అంగన్వాడి వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో 41 వ రోజు ఒంటి కాళ్లపై నిరసన వ్యక్తం చేశారు. వెంటనే తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ నాగేశ్వరి ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దిగాళ్ల శ్రీనివాసులు పట్టణ నాయకులు యపరాల పుల్లయ్య అంగన్వాడీ నాయకురాలు సుజాత తులసి తదితరులు పాల్గొన్నారు.

గడపగడపలో ఎమ్మెల్యే సుధీర్

సంక్షేమ పథకాల అమలుపై ఆరా- ఆర్టీపీపీలో నేతలకు ఘనస్వాగతం

విశాలాంధ్ర–యర్రగుంట్ల : మండల పరిధిలోని ఆర్టీపీపీలో ఆదివారం రెండవ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే డా.మూలె సుధీర్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటి వద్దకు వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. మెజారిటీ కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా లబ్ధి చేకూరుతోందని చెప్పుకొచ్చారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వా నికి, ప్రస్తుత ప్రభుత్వానికి వ్యత్యాసంపై ప్రజలకు ప్రశ్నలు సంధించి జవాబులు ఆలకించారు. కార్యక్ర మంలో ఎర్రగుంట్ల మున్సిపల్ చైర్మన్ మూలె హర్ష వర్ధన్‌రెడ్డి, జడ్పీటీసీ తమ్మిశెట్టి బాలయ్య పాల్గొన్నారు. బాణాసంచా పేలుళ్ల, పూలవర్షం కురిపిస్తూ నాయకులకు శ్రేణులు ఘన స్వాగతం పలికారు. పలువురు దుశ్శాలువలు, గజ మాలలతో ఘనంగా సత్కరించారు. శీతల పానీయాలు, తేనేటి విందు ఇచ్చేందుకు పోటీలు పడ్డారు. పలువురు మహిళలు మంగళహారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తేగా వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తిప్పలూరు సహకార పరపతి సంఘం అధ్యక్షులు ఎస్.పుల్లారెడ్డి, మండ పరిషత్ ఉపాధ్యక్షులు పొన్నాశీనుతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దొంగ ఓటరు ఐడిల కేసులో ఈసీ చర్యలు హర్షణీయం

విశాలాంధ్ర–కడప కార్పొరేషన్ : ఆంధ్రప్రదేశ్ లో డేటా ఎంట్రీ ఆపరేటర్ నుంచి ఐఏఎస్ లు పౌరుల ఓటర్ల లో అజాగ్రత్త, అలసత్వం ప్రదర్శిస్తే మిమ్మల్ని ఎవ్వరు కాపాడలేరని టీడీపీ కడప జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ అన్నారు. ఈ సందర్భంగా మన్సూర్ అక్బర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం అంటే ప్రధానంగా ఓటర్ హక్కును కాపాడమే అన్నారు. అలాకాకుండా ఓటర్ అక్రమాలు జరుగుతుంటే చర్యలు తీసుకోవాల్సిన ఉన్నత అధికారులు శిలా విగ్రహం లా ఉంటే చర్యలు తీసుకోకుండా సన్మానాలు చేస్తారని అన్నారు. ఒక్కసారి చట్ట పరిధిలో దొంగ ఓట్లల్లో అక్రమాలు చేశారని అధికారులు ఎరుక్కుంటే మిమ్మల్ని ఎవ్వరు కాపాడలేరని గుర్తు పెట్టుకోవాలన్నారు. ప్రస్తుతం కాలంలో టెక్నాలజీ ధ్వారా నిజం నిలకడగా తెలుస్తుందన్నారు. పౌరుడు ఎన్నో ఆశలు పెట్టుకొని ఓటు అనే ఆయుధం ద్వారా సమాజాన్ని మార్చాలని ఆలోచనలో ఉంటే అలాంటి వారి ఓట్లు గాల్లంతైతె ఓటర్ జరిగిన అన్యాయాన్ని ఎవరు తీరుస్తారని అన్నారు. తప్పు చేసిన అధికారి చర్యలు తీసుకోవాల్సిన ఉన్నత అధికారులు చూస్తూ ఉంటే ఈసీ వారి మీద చర్యలు ఉంటా యని భాధ్యతగా ఉండాలని కోరారు. గతంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో అక్రమాలు జరిగాయని పిర్యాదు చేస్తే కనీసం విచారించలేదని ఆరోజు వారి వారి విధులు అధికారులు నిర్వహించి ఉంటే అక్రమాలు జరిగేటివి కాదన్నారు. ఆ రోజు ప్రభుత్వం, సలహాదారులు, ఎంపీ, ఎమ్మెల్యే, మంత్రులు మాటలు విని అక్రమాలు చేస్తే ఈ రోజు ఎన్నికల సంగం పరిదిలో విచారణ చేయడంతో ఐఎఎస్, ఐపీఎస్, తహసీల్దార్, సీఐలు, డేటా ఆపరేటర్లు, అధికారులు ఇరుక్కుపోయారన్నారు. యిప్పటికి కొన్ని జిల్లాలలో తెలుగుదేశం పార్టీ పిర్యాదులను పట్టించు కోకుండా ఓటర్లు ను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అట్టి అధికారులపై ఈసీ పిర్యాదు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి గగ్గటూర్ నజీర్, నాయకులు రూపనగుడి హుస్సేన్, రాజంపేట అబ్దుల్ సలాం, బాబయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన క్రికెట్ టోర్నమెంటు

విశాలాంధ్ర–రాయచోటిటౌన్: రాయచోటి నియోజకవర్గ గుది మారుతి క్రికెట్ టోర్నమెంటు సంక్రాంతి పండగ కార్యక్రమంలో భాగంగా గుది మారుతి ఫౌండేషన్ చేర్మేన్ శ్రీ గుది మారుతి గారి ఆధ్వర్యంలో రాయచోటి నియోజకవర్గం లో అన్ని మండలాలోని జట్లులు క్రికెట్ పోటీలు ఘనంగా ముగిసాయి, దాదాపు 52 జట్లు పాల్గొన్నాయి, ఈ క్రికెట్ పోటీలలో ఫైనల్ లో అగ్రి ఆర్మి వాసేస్ సద్దామ్ 11 తలపడగా సద్దామ్ 11 ఫైనల్ లో ఘన విజయం సాధించి గుది మారుతి ఫౌండేషన్ క్రికెట్ టోర్నమెంట్ విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా లి గుదె నాగార్జున, జ్ఞానేంద్ర రెడ్డి, గజ నాయుడు లి గారి చేతులమీదుగా విజేతగా నిలిచిన సద్దామ్ 11 టీం కు 50,016 వేల రూపాయలు మరియు గుది మారుతి పౌండేషన్ క్రికెట్ టోర్నమెంట్ కప్పును అందజేశారు,అలాగే రన్నరఫ్ గా నిలిచిన అగ్రీ ఆర్మీ టీం కు 25,116 వేల రూపాయలు మరియు కప్పును బహుమతిని అందజేశారు , ఫైనల్ మ్యాచ్ మరియు టోర్నమెంట్ మొత్తం అద్భుతంగా రాణించిన ఆటగాడు లి పఠాన్ ఫుమేజ్ ఖాన్ కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ మాన్ ఆఫ్ ది సీరియస్‌లి గా ఎన్నిక చేసి ట్రోఫీ బహుమతిని అందజేశారు. గుది మారుతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో టోర్నమెంట్ అద్భుతంగా నిర్వహించిన ఆర్గనైజర్స్ పుచ్చలపల్లి పణి కుమార్ గార్లను ఘనంగా సత్కరించి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తదితరులు రాము ,ఆనిల్ , వెంకట్రామ ప్రసాద్, దేరంగుల ఆనిల్ , శ్రీను, నవీన్ పాల్గొన్నారు.

టీడీపీతోనే రాష్ట్ర భవిష్యత్

ఉక్కు పరిశ్రమ శిలాఫలకాలకే పరిమితం
భవిష్యత్‌కు గ్యారెంటీ అంశాలపై కరపత్రాలు పంపిణీ
అండగా నిలవాలని 'భూపేష్' అభ్యర్థన

విశాలాంధ్ర–యర్రగుంట్ల : తెలుగుదేశం ప్రభు త్వ ఏర్పాటుతోనే రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ది సాధిస్తుందని నియోజకవర్గ టీడీపీ బాధ్యులు, ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం మండల పరిధిలోని తుమ్మల పల్లె గ్రామంలో బాబు షూరిటీ – భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం అట్టహాసంగా కొనసాగింది. భూపేష్ రెడ్డి గ్రామంలోని ప్రతి ఇంటి వద్దకు వెళ్లి జరగనున్న ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపించడం ద్వారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యేలా అండగా నిలవాలని ప్రజలను అభ్యర్థించారు. వైసీపీ పాలన లో రాష్ట్రం అన్ని రంగాలలో అధోగతి పాలైందని ఆయన ఆరోపించారు. ఈ పరిస్థితిని చక్కదిద్దే సామర్థ్యం ఒక్క చంద్రబాబు నాయుడుకే ఉందని ఆయన గుర్తుచేశారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో జమ్మల మడుగు నియోజకవర్గంలో ఇసుమంతైనా అభివృద్ధి లేదన్నారు. నిరుద్యోగ యువతను ఆశల పల్లకిలో మోసేలా ఉక్కు పరిశ్రమ ఏర్పాటు అంశాన్ని శిలాఫలకాలకే పరిమితం చేయడాన్ని భూపేష్ తీవ్రంగా దుయ్యపట్టారు. టీడీపీ మేనిఫెస్టోలో పొందుపరిచిన ఆరు అంశాల అమలు ద్వారా ప్రతి కుటుంబానికి ప్రయోజనం చేకూరు తుందని ఆయన వివరించారు. ఇందుకు సంబం ధించిన కరపత్రాల ను శ్రేణులు పంపిణీ చేశారు. కాగా తుమ్మలపల్లె గ్రామంలో భూపేష్‌కు ఘన స్వాగతం లభించింది. గ్రామ నాయకులు భారీ విందు ఏర్పాటు చేశారు. అంతకుముందు గ్రామం లోని శ్రీ రామాలయంలో భూపేష్ ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు పుచ్చుకున్నారు. పార్టీ రాష్ట్ర నాయకులు సిఎం సురేష్ నాయుడు కార్యక్ర మంలో ముఖ్యఅతిథిగా పాల్గొని పార్టీ శ్రేణులలో ఉత్తేజం నింపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, మండల పర్యవేక్షకులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి, మండల బాధ్యులు మాలేపాడు మోహన్‌రెడ్డి, పట్టణ బాధ్యులు సంజీవరెడ్డితో పాటు గ్రామానికి చెందిన గంగాధర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, వెంకటశివారెడ్డి, సురేంద్రా రెడ్డి, సునీల్, వెంకటరమణారెడ్డి, గంగాకుమార్, పవన్ కుమార్‌రెడ్డి, సునీల్‌కుమార్ రెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, మదన్‌మోహన్‌రెడ్డి, ఖాసీం, శివశంకర్ రెడ్డి, మురళీమోహన్‌రెడ్డి, ఓబయ్య, గంగా శివుడు, జనసేన పార్టీ మండల కన్వీనర్ జగదీష్, టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

న్యాయశాఖ ఉద్యోగులకు బ్యాడ్మింటన్ పోటీలు

విశాలాంధ్ర–కడప కార్పొరేషన్ : జి.శ్రీదేవి, జిల్లా ప్రధాన న్యాయ మూర్తి, కడప వారి ఆధ్వర్యంలో కడప నగరం పకీరు పల్లె నందు గల పివిఆర్ స్పోర్ట్స్ కోచింగ్ సెంటర్లో న్యాయమూర్తులకు, న్యాయవాదులకు మరియు న్యాయశాఖ ఉద్యోగులకు బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించడం జరిగినది. ఈ పోటీలలో జి.రామారావు, ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు, ఎం.ప్రదీప్ కుమార్, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జ్, కడప బార్ ప్రెసిడెంట్ జి.రాఘ వరెడ్డి, ఉద్యోగ సంఘం నాయకులు భాస్కర్, నారపరెడ్డి, నాగ రాజు, న్యాయశాఖ ఉద్యోగులు అయిన అహ్మద్, చిన్నపరెడ్డి, సుబ్బారెడ్డి, వెంకటరమణ, పరమేశు, ఆచారి, గోపి, న్యాయ వాదులు మరియు పివిఆర్ స్పోర్ట్స్ కోచింగ్ సెంటర్ల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో న్యాయవాదులైన మంజునాథ్ మరియు మహీంద్రా నాయక్ గెలుపొందారు. రామారావు నాగరాజు రన్నర్స్ గా మిగిలారు. ప్రభాకర్ రెడ్డి, నరసింహ రెడ్డి తృతీయ స్థానంలో వచ్చారు. బ్యాడ్మింటన్ పోటీల్లో గెలుపొందిన వీరికి రిపబ్లిక్ డే సందర్భంగా గౌరవ జిల్లా ప్రధాన న్యాయమూర్తిచే బహుమతులు అందజేయడం జరుగుతుంది.

కళ్యాణమండపానికి ఎమ్మెల్యే విరాళం

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: ఉప్పర(సగర) కళ్యాణమం డపం స్థలం కొనుగోలు చేసేందుకు ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి రూ.75లక్షల నగదును విరాళంగా అందజేశారు. అనంతరం ఉప్పర కుల ఆత్మీయ సదస్సులో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ ఏడాది క్రితం ఇచ్చిన మాట మేరకు సగర కులస్తులకు కళ్యాణమండపం ఏర్పాటుకు తన సొంత నిధులు స్థలం కొనుగోలు చేసేందుకు ఇస్తున్నానన్నారు. ఎకరా 20సెంట్ల స్థలం కొనుగోలు చేస్తామని కులపెద్దలు తెలిపారన్నారు. స్థలం కొనుగోలు చేసిన అనంతరం కులపెద్దలు, కులబాంధ్యవుల సహకారంతో కళ్యాణమండపం ఏర్పాటుచేసుకోవాలన్నారు. అలాగే సగర కులస్తుల పెళ్లిళ్లకు కళ్యాణమండపాన్ని ఉచితంగా ఇవ్వాలన్నారు. ఇతరులు కూడ వివాహాలు చేసుకునేందుకు వీలుగా కళ్యాణమండపం నిర్మించాలన్నారు. కళ్యాణమండ పానికి వచ్చే డబ్బులతో సగర కులస్తుల పేదల వివాహాలకు, పేద విద్యార్థులు విద్యాభివృద్ధికి, వారి ఆరోగ్య పరిస్థితులకు వినియోగపడేలా చూడాలన్నారు. ఎవరయితే సంక్షేమం, అభివృద్ధి కాంక్షిస్తారో వారిని ఆదరించాలన్నారు. ఉప్పర కుల కార్పొరేషన్ డైరెక్టర్ మురళీ మాట్లాడుతూ ఎమ్మెల్యే రాచమల్లు చేసిన సహాయసహకారాలు కుల బాంధవులు గుర్తించుకోవా లన్నారు. ఎమ్మెల్యే అడుగుజాడలు, ఆశీస్సులతో ముందుకు వెళ్దాం అన్నారు. మజ్జారి వీరమోహన్, సుబ్బులయ్య తదితరులు పాల్గొని ఎమ్మెల్యేను సత్కరించారు. ఈ కార్యక్రమంలో సగర కులస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ప్రపంచానికి మార్గదర్శి లెనిన్

విశాలాంధ్ర–రాయచోటిటౌన్: నూతన ప్రపంచ మార్గదర్శి ప్రపంచ విప్లవ నాయకుడు వి.ఐ.లెనిన్ శత వర్ధంతి సందర్భంగా తాడిత పీడిత ప్రజానీకం కొరకు అసమానతలు లేని ప్రపంచం కోసం విప్లవ పోరాటం నడిపిన కామ్రేడ్ వి ఐ లెనిన్ శత వర్ధంతి సందర్భంగా ఆదివారం అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ ఎదుట చిత్రపటానికి పూలమాల వేస్తున్న సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిద్ధిగాల్ల శ్రీనివాసులు ఏఐటీయూసీ ప్రజా సంఘాల జిల్లా కన్వీనర్ నాగేశ్వరి సుజాత తులసి సిపిఐ పట్టణం నాయకులు పుల్లయ్య రెడ్డి కార్యకర్తలు ఘనంగా నివాళులర్పిస్తున్న దృశ్యం

జువారీ కార్మికుల సమస్యలపై దృష్టి సారిస్తా : భూపేష్

విశాలాంధ్ర–యర్రగుంట్ల : రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు కాగానే ఇక్కడి జువారి సిమెంట్ పరిశ్రమలోని ఉద్యోగులు, కార్మికుల సమస్య లపై దృష్టి సారించి వాటి పరిష్కారానికి శక్తివంచన లేకుం డా కృషి చేస్తానని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బాధ్యులు, ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం పరిశ్రమ కాలనీలో ఏర్పాటైన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఇక్కడి కార్మికుల వెతలు పరిష్కారానికి నోచుకోకపోవడం శోచనీయమన్నారు. చట్టం మేరకు కార్మికుల హక్కులను పరిరక్షించేందుకు తాను కృషిచేస్తా నని స్పష్టతనిచ్చారు. జువారి పరిశ్రమకు చెందిన డెమొక్రటిక్ యూనియన్ కార్యనిర్వాహక అధ్యక్షులు దాసరి రమణారెడ్డి తిరిగి టీడీపీలోకి రావడాన్ని తాను స్వాగతిస్తున్నానని భూపేష్ అన్నారు. గత ఎన్నికలకు ముందు అనేక వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ద్వారా ఈ ప్రాంతానికి ఒరిగిం దేమీ లేదని భూపేష్ దుయ్యబట్టారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ జిల్లా వాసి కావడంతో అప్పట్లో ఆ పార్టీ వైపు వెళ్లిన వారంతా తిరిగి తమ సొంత గూడు అయిన టీడీపీలోకి వస్తున్నారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. రమణారెడ్డి మాట్లాడుతూ టీడీపీలో రావడం తనకు ఆనందాన్ని కలిగిస్తోం దన్నారు. ఈ కార్యక్రమం లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, మండల పర్యవేక్షకులు చదిపిరాళ్ల జయరామిరెడ్డితో పాటు పలువురు కార్మికులు, విశ్రాంత ఉద్యోగులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉర్దూ మీడియం ఉపాధ్యాయ ఖాళీలన్నింటిని భర్తీ చేయాలి

విశాలాంధ్ర–కడప కార్పొరేషన్ : త్వర లో నిర్వ హించనున్న డీఎస్సీ లో ఉర్దూ మీడియం ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్స్ ఉపాధ్యాయ ఖాళీలన్నింటిని భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ గౌసుల ఆజం చైర్మన్ కు రూట రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ హిదాయ తుల్లా , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇక్బాల్ , రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి అసదుల్లా బాషా లు వినతి పత్రం అందజేశారు. ఆదివారం ఉదయం కడపలోని రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ గౌసుల్ ఆజం గారి కార్యలయం లో ఆయనకు రూట నాయకు లు కలిసి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా సరిపడ ఉపాధ్యాయులు లేక ఉర్దూ మీడియం విద్యార్థులు ఎంతో నష్ట పోయారని, ఉపాధ్యాయులు లేకుంటే ఉర్దూ పాఠశాలలు మూత పడతాయని , రాబోయే డీఎస్సీ లో ఖాళీలన్నింటిని భర్తీ చేయాలని కోరారు. వేల సంఖ్య లో అభ్యర్థులు ఉర్దూ మీడియం డీఈడీ / బి ఈడీ పూర్తి చేసి డీఎస్సీ కోసం ఎదురు చూస్తున్నారనీ , వెంటనే డీఎస్సీ నోటిఫికే షన్ జారీ చేసి ఖాళీలన్నిం టిని భర్తీ చేయాలని కోరారు. 2018 లో బ్యాక్ లాగ్ డిఎస్సి నిర్వహిం చారని, భర్తీ కాకుండా మిగిలిన ఉర్దూ ఉపాధ్యాయ పోస్టులన్నింటిని ఓపెన్ కేటగిరి లో త్వర లో నిర్వహించనున్న డీఎస్సీ లో భర్తీ చేయాలని విన్నవిం చారు. స్పందించిన రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ గౌసుల్ ఆజం మాట్లాడుతూ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళి ఉర్దూ ఉపాధ్యాయ పోస్టులన్నింటిని భర్తీ చేసేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం రూట నాయకులు రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ గౌసుల్ ఆజం కు ఘనంగా సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో రూట డైరీ కమిటీ చైర్మన్ హాజీ అబ్దుల్ హకీమ్, రాష్ట్ర నాయకులు సత్తార్ ఫైజి, సిరాజుద్దీన్, మహమ్మద్ అయుబ్ , జుబేర్ అహ్మద్ , యునుస్ తయిబ్ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మంగారి ఆలయంలో బహిరంగ వేలంపాటలు

విశాలాంధ్ర–బ్రహ్మంగారి మఠం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్రస్వాముల వారి ఆలయం నందు ఈ నెల 30, 31వ తేదీలలో బహిరంగ వేలంపాటలు నిర్వహించడం జరుగుతుందని దేవస్థానం ఫిట్‌పర్సన్, జిల్లా దేవదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ శంకర్‌బాలాజి, నంద్యాల దేవస్థానం ఇన్స్‌పెక్టర్ శశిధర్, దివంగత మఠాధిపతులు కుమారులు, భక్తులు వేలంపాటకుల మధ్య బహిరంగ వేలం పాటలు ఏర్పాటుచేయడం జరుగుతుం దని దేవస్థానం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి ఒక ప్రకటనలో తెలిపారు. వేలం పాటలు 2025, మహాశివరాత్రి, ఆరాధన గురుపూజ మహోత్సవాలు, స్వామి వారి జయంతి మహోత్సవాలు హక్కు ఉంటుందని ఆయన తెలిపారు. పోలేరమ్మ గుడి వద్ద కొబ్బరి ముక్కలు వసూళ్ల హక్కు కొరకు డిపాజిట్ రూ.3లక్షల 50వేలు, కొబ్బెర, టెంకాయలు అమ్ముకునే కొరకు రూ.1లక్ష, లెట్రిన్ శు భ్రపరిచేందుకు పార్క్ వద్ద రూ.75వేలు, లెట్రిన్స్ మఠం నందు శుభ్రపరిచేందుకు రూ.50వేలు, పాదరక్షకుల భద్రపరచుకునేందుకు హక్కు కొరకు రూ.50వేలు, డార్మెంట్ హాల్ లాకర్లు భద్రపరుచుకు నేందుకు రూ.1లక్ష, తల వెంట్రుకలు హక్కు కొరకు రూ.25వేలు డిపాజిట్ చెల్లించవచ్చునని, ఫిట్‌పర్సన్ డీడీలు చెల్లించవచ్చునని అధికారులు తెలిపారు.

చెన్నూరులో అయోధ్య రామపథం

విశాలాంధ్ర - చెన్నూరు : చెన్నూరులోని శ్రీ సీతారామనామ సంకీర్తన క్షేత్రం నందు బలరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్టను పురస్కరిం చుకొని అనేక కార్యక్రమాలు చేపడు తున్నట్లు దైవాజ్ఞ అయినదని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ సంద ర్భంగా వారు విలేకరులతో మాట్లాడు తూ ఉదయం 6:30 గం కు శ్రీ రాములవారికి పంచామృత అభిషేకం ఉంటుందని, ఉదయం 8 గంటలకు శ్రీరామ హోమం జరుగుతుందని, ఉదయం 9 గంటలకు ప్రతి గ్రామము నుండి పూజించి తెచ్చిన కలశాలను శ్రీ రామ సహస్రనామ పుష్పార్చన ఉంటుందని, ఆ పుష్పా ర్చనలో, అభిషేకములో గాని, హోమంలో గాని ఆసక్తిగల భక్తులు పాల్గొనవచ్చునని తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు జరిగే శ్రీ బలరాముని ప్రాణ ప్రతిష్ఠా కార్యక్రమా న్ని తిలకించవచ్చునని, అక్కడే పెద్ద ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆ స్క్రీన్ నందు ప్రత్యక్ష ప్రసారం చేయడం జరుగుతుం దన్నారు. అనం తరం 12:45 గం.కు అన్న సంతర్పణ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భోజనం తర్వాత హనుమాన్ చాలీసా జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. 22వ తేదీన (నేడు) ప్రతి ఒక్కరూ తరలిరావాలని పిలుపుని చ్చారు. 22వ తేదీన అయోధ్య రాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా గ్రామాలలోని రామాలయాల ముందు ఘనంగా మీకు తోచిన విధంగా ఏదో ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తే బాగుంటుందన్నారు. రామాలయం నందు అయోధ్య బాలరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట పురస్కరించుకుని పూజలు నిర్వహించి, ప్రతి ఇంట్లో దీపాలను వెలిగించాలని తెలియజేశారు.

నేడు అయోధ్య బలరాముని విగ్రహ ప్రతిష్ట ప్రత్యక్ష ప్రసారాలు

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: పట్టణంలోని నగ ర నడిబొడ్డున గల శివాలయంలో అయోధ్య నగరం నందు ఆలయము నిర్మింపబడి శ్రీ బలరాముని విగ్రహప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకొని నేడు స్థానిక శివాలయంలో శ్రీరామకీర్తనలు, అన్నమయ్య కీర్తనలు, విభావరి కార్యక్రమాలు ఏర్పాటుచేయడం జరిగిందని శివాలయం చైర్మన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బాలరాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానం నుండి 108మంది ముత్తైదువులచే సుగంధ జలములతో నింపిన కళశములను తీసుకొని శోభయాత్రగా శివాలయం చేరుకుంటారన్నా రు. ఆలయంలో జరిగే ప్రత్యేక పూజ కార్యక్రమాలలో భక్తులు విరి విగా పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు.

సంబేపల్లి ఎస్ఐగా రామకృష్ణ బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర– రాయచోటి: సంబేపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా పి . రామ కృష్ణ ఆదివారం బాధ్యతలు స్వీకరించా రు. సంబేపల్లి పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న ఎస్ఐ ఎస్ఎండి షరీఫ్ అన్నమయ్య జిల్లా హెడ్ క్వార్టర్ కు బదిలీ అయ్యారు. రామకృష్ణ మదనపల్లి నియోజకవర్గం నిమ్మనపల్లి మండ లం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ బదిలీపై సంబేపల్లికి వచ్చారు. ఎస్ఐ మాట్లాడుతూ పేకాట కోడి పం దాలు వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

వైసీపీ నుండి టిడిపిలో పలువురు చేరిక

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ టీటీడీ మాజీ చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో దువ్వూరు మండలం బాలాయపల్లెకి చెందిన రామ్ కుమార్ రెడ్డి, సుబ్బ రాయుడు, రామ చంద్ర రెడ్డి, రామ కృష్ణ రెడ్డి, బాలయ్య, బాల నరసింహులు, గజ్జల నరసింహులు, శివాజీ, రామమోహన్, మీసాల బాల నరసింహులు, శివరామిరెడ్డి, నాగేశ్వర్ రెడ్డి తదితరులు 15 కుటుంబాలు వైఎస్ఆర్సిపి నుండి తెలుగుదేశం పార్టీలోకి చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మం డల అధ్యక్షులు బోరెడ్డి రమణా రెడ్డి మరియు క్లస్టర్ ఇన్చార్జ్ సంజీవరెడ్డి పాల్గొన్నారు.

లెనిన్‌కు ఘన నివాళులు

విశాలాంధ్ర–బద్వేల్ : రష్యా కమ్యూనిస్టు యోధుడు విప్లవస్ఫూర్తి ప్రదాత ప్రపంచానికి నూతన సమాజాన్ని పరిచయం చేసిన గొప్ప పోరాట యోధుడు కామ్రేడ్ ఐవి లెనిన్ అని, ఆయన పోరాట స్ఫూర్తిని ప్రతి కమ్యూనిస్టు పార్టీ కార్యకర్త అలవర్చుకొని పార్టీని ముందుకు తీసుకెళ్లాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ తెలిపారు. ఐవి లెనిన్ శత వర్ధంతి పురస్కరించుకుని ఆది వారం స్థానిక బద్వేల్ పార్టీ కార్యాల యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో చంద్రమోహన్ రాజు, బాలు, పడిగ వెంకట రమణ, జి ఎల్ నరసింహ, గూడూ రు పెంచలయ్య, నాగ సుబ్బయ్య, మునిర త్నం, కృష్ణారెడ్డి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

రైలు కిందపడి యువతి బలవన్మరణం

విశాలాంధ్ర-మదనపల్లి : రైలు కింద పడి మైనర్ యువతి బలవన్మరణం చెందిన విషాదకర ఘటన కురబలకోట మండ లంలో శనివారం సాయంత్రం జరగగా ఆదివారం వేకువ జామున వెలుగు చూసింది. ఇందుకు సంబందించి కదిరి రైల్వే ఎస్ఐ రహీం కథనం మేరకు వివరాలిలా వున్నాయి. కురబల కోట మండలంలోని సింగన్న గారిపల్లికి చెందిన రైతు శంకర కుమార్తెపల్లవి (15) కు మతి స్థిమితం సరిగాలేక శనివారం సాయంత్రం ఇంటి నుండి ఊరికి సమీపానికి వెళ్ళింది. సుమారు ఆరు గంటల సమయంలో ధర్మవరం వైపు నుంచి తిరుపతికి వస్తున్న ఓ రైలుకు ఎదురుగా నిలబడటంతో రైలు ఢీకొని పల్లవి అక్కడికక్కడే దుర్మరణం చెందింది. స్థానికుల సాయంతో కుటుంబీకులు సమాచారం అందుకుని కదిరి రైల్వే ఎస్ఐ రహీంకు చెప్పడంతో ఎస్ఐ ఘటన జరిగిన సింగన్న గారిపల్లి వద్దకు వెంటనే చేరుకొని మృత దేహాన్ని పరిశీలిం చారు. పంచనామా అనంతరం పోస్టు మార్టం నిమిత్తం మదనపల్లి జిల్లా ఆస్పత్రి లోని మార్చురీకి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

వికసిత్ భారత్ సంకల్ప యాత్ర పై అవగాహన

విశాలాంధ్ర-పీలేరు: వికసిత్ భారత్ సంకల్ప యాత్ర పై అవగాహన జరిగింది. పీలేరు నియోజకవర్గంలోని కెవి.పల్లి తిమ్మాపురం గ్రామ పంచాయతీ అధ్యక్షురాలు కే లక్ష్మీదేవి అధ్యక్షతన మండల అగ్రికల్చర్ అధికారి శ్రావణి ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ పథకాలు ప్రచార వాహనంతో పాటు డ్రోన్ ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు, గ్రామ సచివాలయ అధికారులు, గ్రామ స్థాయి ప్రజలు, అంగన్వాడి, సంఘమిత్ర మహిళా సంఘాల కార్య కర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు , బిజెపి నాయకుల తో పాటు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శిగా టి ఎల్ వెంకటేష్ హాజరైనారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 18 రకాల ప్రభుత్వ పథకాలను దేశంలోని అన్ని రాష్ట్రాలలో జరుగుతుందన్నారు.బిజెపి పాలిత ప్రాంతాల్లో తప్ప మిగిలిన రాష్ట్రాలలో కేంద్ర ప్రభుత్వ పథకాలను మరుగునపెట్టి రాష్ట్ర ప్రభుత్వాలు గొప్పలు చెప్పుకుంటూ అన్ని ప్రభుత్వ పథకాలు మా రాష్ట్ర ప్రభుత్వాలే అమలు చేస్తున్నాయి అని చెప్పుకునే పరిస్థితి ఉందన్నారు. అదేవిధంగా ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం కూడా మంచిదేనన్నారు గ్రామాల్లో పనిచేసే వైద్య అధికారులు, మరియు గ్రామ సచివాలయ అధికారులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల గురించి గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించాలని వారు సూచించడం జరిగింది.

నేడు గుంతవారిపల్లిలో ఘనంగా సీతారాముల కల్యాణోత్సవం



విశాలాంధ్ర-బి.కొత్తకోట : మండలంలోని శీలం వారిపల్లి పంచాయతీలోని గుంతవారిపల్లిలోని సీతా రామాంజనేయ స్వామి దేవాలయంలో సోమవారం మధ్యాహ్నం 12.20 గంటలకు శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని నిర్వహించ నున్నట్లు ప్రముఖ ఇండస్ట్రియలిస్ట్ ,గుంతవారిపల్లికి చెందిన భీమగాని మాధవ రెడ్డి తెలిపారు.స్వామివారి కల్యాణం, అయోధ్య శ్రీరామ జన్మభూమిలో శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా కొంతవరపల్లిలో కూడా శ్రీరాముని విగ్రహ ప్రతిష్ట సీతా రాముల వారి కళ్యాణోత్సవం తదుపరి స్వామి వారి ఊరేగింపు నిర్వహిస్తారన్నారు.అలాగే మధ్యాహ్నం అన్నదానం జరపబడునని అని తెలియజేసారు.

కే.పల్లి నూతన ఎస్ఐగా రహీముల్లా



విశాలాంధ్ర-పీలేరు: కెవి పల్లి మండల పోలీస్ స్టేషన్ కి నూతన ఎస్సైగా ఎస్ కె.రహీముల్లా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవీపల్లి మండ లంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలకు అందు బాటులో ఉంటూ సహకరిస్తామని ప్రజలు కూడా తమ ఫిర్యాదులు నేరుగా తమకే అందించాలని తెలిపారు. శాంతి భద్ర తలకు ఎవరైనా విఘాతాలు కలిగిస్తే వారు ఎంతటివారైనా ఉపేక్షించబోమని తెలిపారు.అనంతరం కెవి పల్లె మండల పలువురు ప్రముఖులు ఆయనకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

నల్లారి కిషోర్ సమక్షంలో టీడీపీలో భారీగా చేరికలు

విశాలాంధ్ర-పీలేరు:పీలేరు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సమక్షంలో కె.వి పల్లి మండలం నూతనకాలువ పంచాయతీకి చెందిన సూర్యప్రకాష్ రెడ్డి,గర్నిమిట్ట గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ నల్లపరెడ్డి హరినాథ్ రెడ్డి, మోటు పల్లివాండ్లపల్లి గ్రామానికి చెందిన అమరనాథ్ రెడ్డి,పీలేరు మండలం, తలుపుల గ్రామానికి చెందిన ఏ.వి.నాగిరెడ్డి, పి.వెంకటరమణలతో పాటు సుమారు 500 కుటుంబాలు టీడీపీలో చేరారు. వారందరిని నల్లారి కిషోర్ టీడీపీ కండువా వేసి టీడీపీలోకి సాధరంగా ఆహ్వానించారు. అంతకు ముందు పీలేరు, కేవీ పల్లి మండలాల్లో ప్రజలు అభిమానులు పులహారాలు, మంగళ హారతులతో,బాజా భజంత్రీలతో ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మాటలాడుతు వైసీపీ ప్రభుత్వంతో ప్రజలు విసుగిపోయారని, టీడీపీ ప్రవేశపెట్టిన తొలి మేనిఫెస్టోలో సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని,వచ్చేది టీడీపీ ప్రభుత్వమేనని, అందరు కలసి కట్టుగా పీలేరు నియోజకవర్గంలో టీడీపీ జెండా ఎగురా వేయాలని ఆకాంక్షించారు.టీడీపీలో చేరే వారు చేరవచ్చునని, నల్లారి కిషోర్‌ను నమ్ముకున్న వారికి ఎప్పటికి తమ గుండెల్లో ఉంటారన్నారు. వారికి ప్రత్యేకంగా గుర్తింపు ఉంటుందని తెలిపారు.తెలుగుదేశంపార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పించి గ్రామాల్లో తమసమస్యలకుపరిష్కారమార్గంచూపుతానన్నారు.వచ్చే ఎన్నికల్లో కష్టపడి పనిచేయండి అందుబాటులో ఉంటాను అందరికి గౌరవం, మర్యాద, గుర్తింపు ఉంటుందని అన్నారు.రాష్ట్రంలో వైకాపా నాయకులు కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి మంటల్లోచలికాంచుకొంటున్నారని,రాష్ట్రంలో వ్యవస్థలను సర్వనాశనం చేశారని, ఆర్భాటాలు, హంగులు తప్ప చేసేదేమీ లేద న్నారు. రాష్ట్రం అప్పుల నుండి బైట పడాలంటే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రదాత, అపర చాణిక్యుడు చంద్ర బాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. పీలేరు నియోజకవర్గంలో గెలుపే లక్ష్యం గా,తన పదునైన రాజకీయ

వ్యూహంతో బలమైన అస్త్రాన్ని ఉపయోగిస్తూ అందరితో మమేకమై ముందుకు దూసుకు పోతున్నారు. అంతే కాకుండా తనదైన శైలిలో కార్యకర్తలతో కలిసి అభిమానుల్ని ఆకట్టుకొంటున్నారు.పీలేరు నియోజక వర్గంలోని ఎదురులేని నాయకుడిగా చరిత్ర సృష్టించబోతున్నారు.ఓడిపోవడం ఓటమి కారణం కాదని గెలుపుకు తొలి మెట్టు అంటూ నిరూపించ బోతున్నారు.ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ,రాజంపేట పార్లమెంట్ పరిధి పీలేరులో ఈ నెల27న చంద్రబాబు చేపట్టే రా.. కదలిరా.. కార్యక్రమంతో నియోజకవర్గంలో వరుస వలసలతో టీడీపీ పుంజుకొంటుంది.అ క్రమంలోనే టీడీపీ జనసేన పొత్తుతో రాష్ట్రంలో ప్రభంజనం సృష్టించి, విజయం సాధించ బోతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు మల్లారపు రవిప్రకాష్ నాయుడు,పీలేరు టీడీపీ శ్రేణులు, నాయకులు,కెవి.పల్లి మండల టీడీపీ యువ నాయకులు, రాజంపేట నియోజకవర్గ కార్యవర్గ కార్యదర్శి, యంగ్ డైనమిక్ స్టార్, ప్రముఖ పారిశ్రామిక వేత్త కుప్పం రవిచంద్రా రెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, నల్లారి కిషోర్ అభిమానులు పాల్గొన్నారు.

జనసేన- టీడీపీ ఉమ్మడి అభ్యర్థుల విజయం కోసం కృషి

జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మై ఫోర్స్ మహేష్

విశాలాంధ్ర-పీలేరు:జనసేన-తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థుల విజయం కోసం ప్రతి ఒక్కరూ కృత నిశ్చయంతో పనిచేయాలని జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మై ఫోర్స్ మహేష్ అన్నారు. ఆదివారం స్థానిక మండలంలోని మొరవ వడ్డీపల్లి, శ్రీవారి కళ్యాణ మండపంలో కామిశెట్టి సుధాకర్ ఆధ్వర్యంలో, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మోహన్ అధ్యక్షతన నియోజకవర్గం స్థాయిలో జరిగిన జనసేన పార్టీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత ప్రభుత్వం పాత పథకాలను అమలు చేస్తూ జగనన్న పేరు జోడిస్తున్నారని అన్నారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత ఉందని దాన్ని ఓట్ల రూపంలో రాబట్టాలని అన్నారు. జనసేన పార్టీ అభ్యర్థులందరూ గెలిచే విధంగా ప్రతి జన సైనికుడు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలందురు టిడిపి-జనసేన ఉమ్మడి అభ్యర్థులకే ఓట్లు వేస్తారని అన్నారు.జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మోహన్ చేసిన ప్రసంగం అందరినీ ఆకట్టుకుంది. కామిశెట్టి సుధాకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జనసేన పార్టీ వైపు అడుగులు వేసి ప్రతి ఒక్కరి హృదయాల్లో జనసేన పార్టీ ఆశయాలను నింపాలని ప్రతి కుటుంబం నుండి జనసేన,టిడిపికి ఓట్లు పడే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సభ అనంతరం పలువురు యువత జనసేన పార్టీలో చేరడం అయినది.ముందుగా జనసేన పార్టీ యువత భారీ ఎత్తున పట్టణ పుర వీధులల్లో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కలవ రవి, పీలేరు నియోజకవర్గ అధ్యక్షులు సురేష్, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు అమర నారాయణ, మండల ప్రధాన కార్యదర్శులు గజేంద్ర, దనశేఖర్, మండల ఉపాధ్యక్షులు గురు మోహన, నియోజకవర్గ కాపు యువత అధ్యక్షులు సురేష్ బాబు, కాపు సంక్షేమ సంఘం మోకాటి సుబ్బయ్య, నరేష్, పీలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి యువత, వీర మహిళలు భారి ఎత్తున పాల్గొన్నారు.

ప్రజా సేవకులు మంత్రి పెద్దిరెడ్డి-హబీబ్

విశాలాంధ్ర-పీలేరు: రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి ప్రజా సేవకులని పంచాయత్ రాజ్ అధ్యక్షులు, జిల్లా అభిరుద్ధి మండలి సలహా సభ్యులు హబీబ్ బాషా తెలిపారు. మంత్రి పెద్దిరెడ్డి ని ఆయన కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాటలాడుతు తొలి నుంచి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబానికి తాము నమ్మిన బంటుగా ఆయన అడుగుజాడల్లో నడుస్తూ, యువ ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిద్దున్ రెడ్డిని స్ఫూర్తిగా తీసుకుని రాజకీయాలలో తమకు అరుదైన అవకాశాన్ని కల్పిస్తూ ప్రత్యేకంగా సముచిత స్థానాన్ని గుర్తింపు తో పాటు తమకు రాజకీయ పరంగా అవకాశాన్ని కల్పించినటువంటి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి తాము ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని పేర్కొన్నారు. జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో వైసిపి పార్టీని మరింత బలోపేతం చేసి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత అవగాహన కల్పిస్తూ వారిని చైతన్యపర్చి వైసీపీ గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్తామని పేర్కొన్నారు.

ఎందరో త్యాగాల ఫలితమే అయోధ్య రాముని నిర్మాణం

జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి

విశాలాంధ్ర-మదనపల్లి : భారతదేశం లోని భారతీయులందరికి కుల మతాలకు అతీతంగా రేపు శుభప్రదమైన రోజు అని ఎన్నో సంవత్సరాల కల లక్షల భారతీయుల బలిదానం వలన ఏర్పడిన అయోధ్య రామ మందిరానికి ప్రారంభం జరుగుతున్న శుభసాందర్భంగా రామ మందిర ట్రస్ట్ వారికీ హృదయపూర్వకంగా ఒక భారతీయుడిగా జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తెలియజేశారు. రామ మందిరం నిర్మాణానికి ట్రస్ట్ ప్రభుత్వం నుండి కాకుండా ప్రజల నుండి విరాళాలు సేకరించాలని పిలుపునిస్తే ప్రజల నుండి దాదాపు రూ.3500 కోట్లు విరాళాలు భారత ప్రజలు స్వచ్ఛందంగా ట్రస్ట్ కి అందించడం జరిగిందన్నారు. చాలా సంవత్సరాల పోరాటం తరువాత వాదనలు తరువాత ఐకమత్యంగా కోట్ల రూపాయలు విరాళాలే కాకుండా హిందూ ముస్లిం సోదరులు అందరూ కూడా పాదయాత్రలు చేసి రామ మందిరం నిర్మాణం పనులు పూర్తి చేసుకొని బాల రాముడి విగ్రహ ప్రతిష్ట జగబోతుందన్నారు. కావున రేపు భారతీయులందరు కులాలకు మతాలకు అతీతంగా భక్తి శ్రద్ధలతో రేపు జరగబోయే బాల రాముడి విగ్రహ ప్రతిష్టను తిలకించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం, రాష్ట్ర చేనేత విభాగ ప్రధాన కార్యదర్శి అడపా సురేంద్ర, జిల్లా జాయింట్ సెక్రటరీలు సనా ఉల్లా, గజ్జల రెడ్డెప్ప, రామసముద్రం మండలం అధ్యక్షులు చంద్రశేఖర్,రూరల్ ఉపాధ్యక్షులు పురం నగేష్,ఐటీ విభాగ నాయకులు కల్లూరు లక్ష్మి నారాయణ,రూరల్ మండలం ఉపాధ్యక్షులు చంద్రశేఖర్,రాజారెడ్డి, గిరి,రూరల్ ప్రధాన కార్యదర్శి జనార్దన్, జంగాల గౌతమ్, ఆదినారాయణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 3న మదనపల్లిలో బహుజన రాజ్యాధికార సదస్సు

విశాలాంధ్ర-మదనపల్లి : వచ్చే నెల ఫిబ్రవరి మూడో తేదీన బహుజన సమాజ్ పార్టీ మదనపల్లి ఆధ్వర్యంలో బహుజన రాజ్యాధికార సదస్సు నిర్వహించినట్లు బీఎస్పీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ మదనపల్లి అసెంబ్లీకి సంబంధించిన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మదనపల్లి బీఎస్పీ నాయ కులు హాజరవుగా కార్యక్రమాన్ని ఉద్దేశించి బందెల గౌతమ్ కుమార్ మాట్లాడుతూ ఈ సమావేశం మదనపల్లె మిషన్ కాంపౌండ్ వద్ద గల సి.యస్.ఐ జె.సి.యం కమ్యూనిటీ హాల్‌లో ఫిబ్రవరి మూడో తేదీన ఉదయం 10 గంటలకు జరుగుతుం దన్నారు.. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీఎస్పీ రాజ్యసభ సభ్యులు రాంజీ గౌతమ్, బీఎస్పీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పరంజ్యోతి, రాష్ట్ర నాయకులు రాను న్నట్లు తెలిపారు. బహుజన రాజ్యాధికార సదస్సు రానున్న సార్వత్రిక ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కనుక బీఎస్పీ మదనపల్లి నాయకులు అందరూ కష్టపడి పనిచేసి సమావేశాన్ని విజయవంతం చేయడానికి కృషి చేయాలని తెలియజేశారు. ఈ సందర్భంగా మదనపల్లి బహుజనులకు ప్రజానీకానికి బహుజన రాజ్యాధికార సదస్సుకు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీఎస్పీ మదనపల్లి నాయకులు పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని స్థానిక బ్రహ్మం సాగర్ రిజర్వాయర్‌లోని మత్స్యకారుల కుటుంబాలు అభివృద్ధి చెందాలని రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయంగా ముందడుగులేస్తుందని మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, జిల్లా మత్స్యకార శాఖ డిప్యూటీడైరెక్టర్ శాంతి, ట్రైనింగ్ కలెక్టర్ సాయిప్రత్యూషలు కలిసి చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజర్వాయర్ సమీపంలో మత్స్యకారుల జీవన ఉపాధి కోసం 2లక్షల చేప పిల్లలను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మత్స్యకార కుటుంబం అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో చేప పిల్లలను విడుదల చేసి అర్హులైన మత్స్యకారుల కుటుంబానికి లైసెన్సులు కూడ మంజూరుచేయడం జరిగిందని, వారికి ప్రభుత్వ సంక్షేమపథకాలు కూడ అందించేందుకు ప్రభుత్వం కృషి చేసిందని అన్నారు. మత్స్యకార రాష్ట్ర అధికారులతో సమీక్ష సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. బ్రహ్మంగారి మఠం మండల పరిధిలోని ప్రాంతాలలో ఉన్న మత్స్యకారులను గుర్తించి ప్రభుత్వం నుండి సంక్షేమపథకాలు అందేవిధంగా చూస్తామని ఆయన తెలిపారు. స్థానిక ముంపు వాసులు బ్రహ్మంసాగర్ రోడ్లు, పార్కులు అభివృద్ధి చెందేవిధంగా చూడాలని ఎమ్మెల్యే దృష్టికి తేవడంతో పరిష్కరించేవిధంగా చూస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వీరనారాయణరెడ్డి, చాపాడు ఎంపీపీ లక్ష్మయ్యయాదవ్, మత్స్యకార శాఖ ఎఫ్‌డీఓ కిరణ్, వైకాపా నాయకులు క్లాస్ కాంట్రాక్ట్ రాయపురెడ్డి నరసింహారెడ్డి, మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షుడు కందుకూరు సోమయ్య, వైకాపా నాయకులు పాలరామిరెడ్డి, రాజానాయుడు, జోగయ్య, భాస్కర్‌రెడ్డి, బీఎస్ నారాయణరెడ్డి, అనంతరెడ్డి, నరసింహారెడ్డి, పసుపులేటి రామయ్య, జిల్లా కార్యదర్శి మూరతోటి అలీవర్, నాగార్జుననాయుడు, బండి సుబ్బరాజు, ఎంపీడీఓ ఆఫీస్ సూపరెన్టెంట్ మల్లికార్జున, దస్తగిరి నాయుడు, మత్స్యకార సంఘం సభ్యులు పాల్గొన్నారు.

భూ రక్షణ చట్టం అమలులోకి వస్తే మీ భూములు గోవిందా: టీడీపీ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: భూ రక్షణ చట్టం అమలులోకి వస్తే మీ భూములు గోవిందా గోవిందా అని రాజకీయాలు నీతి నిజాయితీతో చేయాలని దోపిడీకి కేరాఫ్ అడ్రస్ గా జగన్ టీం పనిచేస్తుందని రాయచోటి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఆ రమేష్ కుమార్ రెడ్డి గారు ఈ వైఎస్ఆర్సిపి పై మండిపడ్డారు ఆదివారం రోజు సాయంత్రం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసలు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి అజ్ఞానంతో తీసుకొచ్చిన భూ రక్షణ చట్టం అనేది చాలా ఆందోళన కలిగించే విధంగా ఉందని ఎవరికి ఎవరి భూములకు ఎవరు రక్షణ కల్పిస్తున్నారో ప్రజలను అయోమయంలో పడేసిందని అన్నారు అసలు ఈ రాష్ట్రంలో నీతి నిజాయితీతో కూడిన రాజకీయాలు ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్నారా మండిపడ్డారు. అసలు ఈ రాష్ట్రంలో అభివృద్ధి అనేది ఎక్కడ కనబడటం లేదని కేవలము ఇసుక దగ్గర నుంచి మొదలుకొని కొండలను కూడా కరిగించుకొని తినడమే లక్ష్యంగా ఈ జగన్మోహన్ రెడ్డి టీం పని చేస్తుందని ఆయన ఆరోపించారు అసలు ఈ రాష్ట్రానికి నువ్వు ఏం చేశావని రాబోయే ఎలక్షన్స్ లో ఓట్లు అడుగుతావని మద్యపానం నిషేధం చేసావా అని, గతంలో నారా చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దళితుల కోసం 27 సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని ఈ 27 సంక్షేమ పథకాలను ఈ ప్రస్తుత ప్రభుత్వం తుంగలో దక్కిందని ఆయన మండిపడ్డారు. ఇంకా కరెంటు చార్జీల విషయానికొస్తే ఎక్కడ లేనటువంటి పేర్లు పెట్టి కరెంటు చార్జీలు పెంచారన్నారు 200 యూనిట్ల లోపు కరెంటు ఉచితం అన్నారు కానీ లేదు ఆఖరికి చెత్త పై పన్నువేసిన చెత్త ముఖ్యమంత్రిగా ఈ జగన్మోహన్ రెడ్డి చరిత్రలో నిలిచారన్నారు ఏదేమైనా రాబోయేది మాత్రం కచ్చితంగా తెలుగుదేశం పార్టీ నేనని అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమానికి ప్రజలను దగ్గరకు చేస్తామని ఆయన అన్నారు సామాజిక న్యాయం సామాజిక న్యాయం అని చెప్పుకునే జగన్మోహన్ రెడ్డి 29 మంది దళిత ఎమ్మెల్యేలను బదిలీ చేశారన్నారు ఇదేనా సామాజిక న్యాయం అంటే జగన్మోహన్ రెడ్డి అని ఆయన ప్రశ్నించారు చెల్లికి న్యాయం చేయలేని వారు ఇక ప్రజలకు ఏమి న్యాయం చేస్తారని దేవా చేశారు విలువలు లేని వ్యక్తులు రాజకీయాలకు అనర్హులని వెంటనే ఈ వైఎస్ఆర్సిపి గుండాలను ఈ రాష్ట్రం నుంచి రాబోయే ఎలక్షన్స్ లో తరిమికొట్టాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర భాష, రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు నూలివీడు శివారెడ్డి , రాయచోటి రూరల్ అధ్యక్షులు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి, సంబేపల్లి మాజీ జడ్పిటిసి మల్లు నర్సారెడ్డి, గాలివీడు మండల నాయకులు సత్యా రెడ్డి, చిన్నమండెం మండల అధ్యక్షులు చిన్నారెడ్డయ్య యాదవ్ పాల్గొన్నారు

పారిశుద్ధ్య కాలువ పనులను పరిశీలించిన వైస్ ఎంపిపి

విశాలాంధ్ర-గాలివీడు:మండల కేంద్రం లోని పక్కిరారెడ్డిగారి పల్లె పశువుల సంత సమీపంలో ప్రధాన రహదారి పక్కన జరుగుతున్న మురుగునీటి కాల్వ పనులను ఆదివారం వైస్ ఎంపిపి ,మండల వైకాపా కన్వీనర్ యదు భూషణ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మురికి కాలువలు శుభ్రం చేయడం, చెత్తను తొలగించడం, రహదారులపై గుంతలు పూడ్చడం తదితర పనులు చేపట్టడం జరుగుతోందన్నారు. గ్రామంలో పారిశుద్ధ్య వారోత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలని ఆయన కార్యదర్శులకు సూచించారు. ఆయన వెంట స్థానిక నాయకులు సుబ్బారెడ్డి,పరుశురాం,నాగభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

స్నేహమేరా జీవితం.. స్నేహమేరా శాశ్వతం

83 బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడే కలిశాము, చదువులమ్మ చెట్టు నీడలో అంటూ 1982-83 విద్యా సంవత్సరం పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక, ఒకరినొకరు కలుసుకొని ఆడుతూ పాడుతూ సంతోషంగా గడిపారు. 1983వ బ్యాచ్ సుగవాసి రాజశేఖర్, దక్షిరాజు ఆంజనేయరాజు, సిహెచ్ జయరాం, రవి శంకర్, కుంచం పెంచలయ్య, ఉదయ్ శంకర్ రెడ్డి, ఉంగరాల వెంకటేష్, శ్రీనివాసులు, కంభం నరసింహులు, విజయబాబు, మునికృష్ణ, నారాయణరావు, లీలాకర్, కృష్ణ, భ్రమరాంబ, ఉమ, ధరణి, శైలేష్ కన్నా, కెవి రమణ, గడికోట సుబ్బరాయుడు, విజయ్ కన్నా, విజయ్ కుమార్, నాగవేణి, అనురాధ తదితర పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఉత్సాహ భరితంగా జరిగింది. పూర్వపు విద్యార్థులు కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని మాటల్లో చెప్పరానిదని చిన్ననాటి జ్ఞాపకాలన్నీ స్మరించుకొని ఆనందంలో మునిగిపోయారు. 41 సంవత్సరం తర్వాత చదువుకున్న హెచ్ఎంఎం ఉన్నత పాఠశాలలో కలుసుకొని ఆనందంగా కుశల ప్రశ్నలు వేసుకున్నారు. మిత్రులను చూడటం మధురానుభూతులకు లోను చేసింది. నాటి గురువులను స్నేహితులను కలవడంతో అప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. గురువులను ఘనంగా సన్మానించి వారి నుంచి ఆశీర్వాదాలు అందుకున్నారు. గురు శిష్యుల మధ్య ఉన్న భారతీయ సాంప్రదాయాన్ని గుర్తుకు తెచ్చారు. అప్పటికీ ఇప్పటికీ అందరిలోనూ ఎంతో మార్పు ఏమైనా పాత మిత్రులను కలవడం మర్చిపోలేని సంఘటన నిలిచిపోయింది. ఈ బ్యాచ్‌లో పాత్రికేయులు గాను, రాజకీయ నాయకులు గాను, డాక్టర్లు గాను, వ్యాపారవేత్తలుగా, న్యాయవాదులుగా, ఉపాధ్యాయులుగా, ఇంజనీర్లు గాను, ప్రభుత్వ ఉద్యోగాల్లో తదితర రంగాలలో పేరు పొంది ఉన్నారు. ఈ బ్యాచ్‌లో చనిపోయిన మిత్రులకు సంతాపం వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు.

రాష్ట్రస్థాయి పురస్కారాలు అందుకోవడం అభినందనీయం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : వై.యస్.ఆర్.జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి, కార్యవర్గ సభ్యులు డా. పెద్దిరెడ్డి నీలవేణిలకు రాష్ట్రస్థాయి పురస్కారాలు రావడం అభినందనీయమని వై.యస్.ఆర్.జిల్లా రచయితల సంఘం గౌరవాధ్యక్షులు, ప్రముఖ కథారచయిత షేక్‌హుస్సేన్ సత్యాగ్ని అన్నారు. ఆదివారం సాయంత్రం సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో వై.యస్.ఆర్.జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో ఇటీవల రాష్ట్రస్థాయి పురస్కారాలు అందుకున్న ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి, డా.పెద్దిరెడ్డి నీలవేణిలను ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా షేక్‌హుస్సేన్ సత్యాగ్ని మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే నంది నాటక పోటీల్లో మల్లికార్జున రెడ్డి రచించిన 'రాయలసీమ నాటక వికాసానికి' పురస్కారం లభించిందని, ఈ గ్రంథం రాయలసీమ నాటక చరిత్రలో చిరస్మరణీయమైన స్థానాన్ని సంపాదించుకుందని కొనియాడారు. అలాగే జిల్లాలో అనేక సాహిత్య, సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాలు చేస్తూ తెలుగు అధ్యాపకురాలుగా పనిచేస్తున్న నీలవేణికి ఉత్తమ ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్‌గా అవార్డు రావడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు డా. గానుగపెంట హనుమంతరావు, డా.చింతకుంట శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం, కార్యదర్శి డా.భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి, సంయుక్త కార్యదర్శి భూమిరెడ్డి స్వరూప రాణి, కోశాధికారి డా.కొప్పోలు రెడ్డి శేఖర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు డా.జి.వి.సాయిప్రసాద్, డా.అనుగూరు చంద్రశేఖర రెడ్డి, డా.వెల్లాల వేంకటేశ్వరాచారి, డా.ఎస్.రాజగోపాల రెడ్డి, డా.తవ్వా వెంకటయ్య, డా. కోడూరు స్వతంత్రబాబు పాల్గొని అభినందనలు తెలియజేశారు. సత్కార గ్రహీతలతోపాటు వై.యస్.ఆర్.జిల్లా మహాసభల్లో కీలకపాత్ర పోషించిన షేక్‌హుస్సేన్ సత్యాగ్ని దంపతులను, సంఘం గౌరవ సలహాదారులు అలపర్తి పిచ్చయ్య చౌదరిని ఘనంగా సన్మానించారు.

లెనిన్‌కు ఘనంగా నివాళి

విశాలాంధ్ర -రాజంపేట: ప్రపంచంలోనే సోషలిస్ట్ రాజ్యాన్ని ప్రథమంగా ఏర్పాటు చేసిన లెనిన్ శత వర్ధంతి సందర్భంగా రాజంపేట ఏఐటియుసి కార్యాలయంలో లెనిన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మహేష్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్వేల్ రవికుమార్ మాట్లాడుతూ .భారత్‌కు సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని ప్రోత్సహించింది, ఆకాంక్షించిది లెనిన్ అని అందుకే భగత్ సింగ్ వంటి వారిని లెనిన్ అంతగా ఆకర్షించాడు. భారత్ సాంకేతికంగా అభివృద్ధి చెందడానికి సోవియట్ యూనియన్ అందించిన సహకారాన్ని చూసిన తరవాత విశ్వకవి రవీంద్ర నాథ్ ఠాగోర్ . ఆ సహకారం లెనిన్ చలవేనని ఠాగోర్ అభిప్రాయపడ్డారు అని లెనిన్ మరణించి వందేళ్లు గడిచి ఉండవచ్చు. కానీ పీడన నుంచి విముక్తి కావడానికి మార్గ్సిజం అందించే సైద్ధాంతిక పునాది, లెనిన్ చూపిన దారే దిక్కు అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఎమ్మెస్ రాయుడు పట్టణ కార్యదర్శి సికిందర్ ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహా ఏఐటియుసి నాయకులు నాగేశ్వర్, జమాల్, అస్లాం, రంగయ్య, కార్మికులు లెనిన్‌కి ఘనంగా నివాళులర్పించారు.

19 మద్యం బాటిళ్లు స్వాధీనం వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర -సుండుపల్లె : 19 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకుని వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు ఏఎస్ఐ రమణ తెలిపారు. శనివారం సుండుపల్లె నుండి అక్రమంగా మద్యం తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు పెదినేని కాలువ గ్రామపంచాయతీ బూడిదేటిపల్లికి చెందిన రామకృష్ణ అనే వ్యక్తిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అక్రమంగా మద్యం తరలించిన అమ్మిన కఠిన చర్యలు తప్పవని ఏఎస్ఐ హెచ్చరించారు.

తాగు, సాగునీటి కొరత లేకుండా నీరందిస్తాం: ఎంపీ అవినాష్‌రెడ్డి

విశాలాంధ్ర – లింగాల: రానున్న వేసవిలో తాగు, సాగు నీటి కొరత లేకుండా నీరందిస్తామని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పేర్కొన్నా రు. లింగాల మండలం లోపట్నూతల గ్రామంలో వైసీపీ నాయకుడు నాగభూషణంరెడ్డి ఆదివారం ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. ఆయన మాట్లాడు తూ వేసవిలో రైతులకు నీటికొరత రానివ్వమన్నారు. అందుకు ముందస్తు చర్యలు చేపడుతున్నా మన్నారు. గత ఏడాది లోటు వర్షపాతం ఏర్పడిందన్నారు. పులివెందుల నియోజక వర్గంలో ఉద్యాన పంటలు విరివిగా సాగు చేస్తున్నారన్నారు. రబీ పంటలకు, ఉద్యాన పంటలకు ఇబ్బందులు లేకుండా నీటిని విడుదల చేస్తున్నామన్నారు. నీటిపారుదల ఎస్ఈ మల్లికార్జునరెడ్డితో ఆయన ఫోన్‌లో మాట్లాడుతూ ఎత్తిపోతల పథకాల ద్వారా పూర్తిస్థాయిలో నీరందించేందుకు చర్యలు తీసుకోవాలని, వెంటనే డియాండ్ తాతిరెడ్డిపల్లి ఎత్తిపోతల పథకం ద్వారా ఎగువపల్లి, దిగువ పల్లి, మురారిచింతల, గుణకనపల్లి గ్రామాలకు నీటిని విడు దల చేయాలన్నారు. అలాగే ప్యాక్‌హౌస్ నిర్మించుకున్న రైతులకు బిల్లులు రాలేదన్న విషయాన్ని ఎంపీ దృష్టికి తీసుకురాగా, ప్యాక్‌హౌస్ కోసం రూ.40కోట్లు నిధులు మంజూరు చేశారని, మిగిలిన రైతులకు కూడా బిల్లులు చెల్లించే ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు వారి వ్యక్తిగత సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు.

సెబ్ సీఐ రామాంజనేయులు బదిలీ



విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల ప్రొబిషన్ ఎక్సైజ్ శాఖలో సీఐగా పని చేస్తున్న రామాంజనేయుల కర్నూలు జిల్లా కొడుమూరుకు బదిలీ అయ్యారు. 2021 నుంచి జనవరి 21వ తేదీ వరకు ఆయన ఇక్కడ సీఐగా విధులు కొనసాగించారు. 2024 లో జరగ బోవు సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జరిపిన బదిలీలలో భాగంగా కర్నూలు జిల్లా కోడుమూరు స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఇందులో భాగంగా ఆదివారం ఇక్కడ నుంచి కొడుమూరుకు రిలీవ్ అయినట్లు రామాంజనేయులు ఈ సందర్భంగా వెల్లడించారు. ఆ మేరకు ఎక్సైజ్ స్టేషన్ ఎస్.ఐ కళ్యాణ్ కుమార్, సిబ్బందికి స్టేషన్ పరిధిలో ఉన్న ఐదు మండలాల అధికారులకు, ప్రజాప్రతినిధులకు, ప్రింట్ మీడి యా, ఎలక్ట్రానిక్ మీడియా, ప్రజా సంఘాలకు, స్వచ్ఛంద సంస్థలకు అందరికి పేరు పేరునా ధన్యవాదాలు. తెలిపారు. అందరి ప్రోత్సాహముతో మరింత రెట్టింపు ఉత్సాహముతో విధులు దిగ్విజయంగా నిర్వర్తించానని తెలిపారు. ముఖ్యమంత్రి శ్రీ జగన్మోహన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందుల నియోజకవర్గం లో విజయవం తంగా రెండు సంవత్సరాల, 7 నెలలు పని చేయడం చాలా గర్వంగా ఉందని ఆయన తెలిపారు.

తక్కువ ధరలో ప్రభుత్వ ఇంటర్నెట్

విశాలాంధ్ర – రాజంపేట: ఇంటింటికి ఇంటర్నెట్ అనే బృహత్తర ప్రభుత్వ కార్యక్రమంలో భాగ స్వాము లు కావాలిని ఆంధ్రప్ర దేశ్ స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్ (ఏ పీ ఎస్ ఎఫ్ ఎల్) ఆపరేటర్లు కు సంస్థ మార్కెటింగ్ మేనేజర్ రేవంత్ రెడ్డి సూచించారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి ఆపరేటర్లతో, మేనేజర్లు రేవంత్ రెడ్డి సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫైబర్ నెట్ ద్వారా వినియోగ దారులకు కేవ లం రూ. 190 కే ఇంట ర్నెట్ ప్యాకేజీని ప్రభుత్వం అందిస్తుం దన్నారు. ఇంత తక్కువ ధరకు ఇంటర్నెట్ సౌకర్యాన్ని వినియోగదారులకు ఇతర ఏ సంస్థలు అందించలేవని ఈ విషయాన్ని ప్రజలకు తెలియజే యాలన్నారు. ఏపీ ఎస్ ఎఫ్ ఎల్ ఇంటర్నెట్ ప్యాకేజీ పై ప్రజలను చైతన్యపరిచి కనెక్షన్లు అందించి సమస్త అభివృద్ధికి సహకరించాలన్నారు. అదే క్రమంలో ఆపరేటర్లు తమ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.

ఇందిరా భవన్‌లో యూత్ కాంగ్రెస్ వేడుకలు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఈ నెల 21వ తేదీ అనగా ఆదివారం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షురాలిగా వై.యస్ షర్మిల బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా యూత్ కాంగ్రెస్ కడప జిల్లా అధ్యక్షులు బండి సుమంత్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కట్ చేసి వైయస్ షర్మిలకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బండి సుమంత్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 2024 ఎన్నికల్లో విజయ ఢంకా మోగించబోతున్నారు. అదేవిధంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి మంచి రోజులు వచ్చాయ న్నారు. ప్రజల యొక్క బాధ తెలిసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, రాహుల్ గాంధీ నీ ప్రధాని మంత్రి చేయడమే చేయడమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. దేశ ప్రజల యొక్క మాన,ప్రాణా, ధన భద్రత కాంగ్రెస్‌తోనే సాధ్య మన్నారు. ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేక హోదా రావాల న్నా, కడప ఉక్కు పరిశ్రమ కావాలన్నా, విశాఖఉక్కు ప్రైవేట్ వర్గీకరణ ఆపాల న్న,అది కేవలం కాం గ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆయన అన్నారు. అదేవిధం గా రాబోయే ఎన్నిక ల్లో యూత్ కాంగ్రెస్ కూడా అత్యంత కీలక పాత్ర పోషించబోతుందన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ యొక్క వైపు చూస్తున్నారని ఆయన వ్యక్తం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ప్రొద్దుటూరు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సూర్యవంశీ యాదవ్, పులివెందుల యూత్ కాంగ్రెస్ కొమ్ముది శ్రీ సాయి, ఇతర యూత్ కాంగ్రెస్ నాయకులు చక్రి, ప్రభు కుమార్, శ్యామ్ కుమార్, వినోద్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

షర్మిలమ్మ పర్యటన విజయవంతం

విశాలాంధ్ర-వేంపల్లె: ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షు రాలు షర్మిలమ్మ పర్యటన విజయవంతమైనట్లు ఆ పార్టీ రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి తుపాకుల నూర్ భాషా, జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రమేష్, పులివెందుల అసెంబ్లీ సమన్వయ కమిటీ సభ్యుడు కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డి, సింహాద్రిపురం మండల నాయకుడు శివ లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ షర్మిలమ్మ కడప జిల్లా పర్యటన తమకెంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఈ పర్యటనకు తమ పార్టీ అగ్ర నేతలు కెవిపి రామ చంద్రరావు, పిసిసి మాజీ అధ్యక్షులు శైలజానాథ్, రఘువీరారెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు తులసి రెడ్డి, మాజీ మంత్రి అహమ్మదుల్లా, జిల్లా అధ్యక్షుడు గుండ్లకుంట శ్రీరాములు, నజీర్ అహ్మద్ వంటి నాయకుల ఆధ్వర్యంలో షర్మిలమ్మ కడప జిల్లాకు విచ్చేయడం తమ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపిందన్నారు. తండ్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధన కోసం తాను కాంగ్రెస్ పార్టీలో చేరానని షర్మిలమ్మ చెప్పడం అందరికీ సంతోషం కలిగించిందన్నారు. తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధానిని చేయాలన్న తండ్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆకాంక్ష మేరకు తాను కాంగ్రెస్ పార్టీలో చేరానని చెప్పడం శుభ పరిణామన్నారు. ఇదే ఉత్సాహంతో ముందుకు సాగుతామని. రానున్న ఎన్నికల్లో రాష్ట్రమంతటా కాంగ్రెస్ విజయం సాధిస్తుందని తాము ఆశిస్తున్నట్లు వారు వెల్లడించారు. షర్మిలమ్మ పర్యటనను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ వారు అభినందనలు తెలిపారు.

శోభాయాత్రలో చమర్తి జగన్‌మోహన్‌రాజు

విశాలాంధ్ర –రాజంపేట: రాజంపేట పట్టణంలో ధర్మ స్వరూపుడైన శ్రీ రామచంద్రమూర్తి ఉద యించిన అయోధ్య నగరంలో బాలరాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా రాజంపేట పట్టణంలో జరుగు తున్న శోభాయాత్ర కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా సీతారాముల స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామివారి తీర్థప్ర సాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు సతీష్ రాజు,యువ నాయకులు పరుశురాం నాయుడు, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివ కుమార్, యువ నాయకులు సూర్యనారాయణ రాజు,నాగేంద్ర తులసి, వినోద్ రెడ్డి పాల్గొన్నారు.

జగన్ పాలనకు రోజులు దగ్గరపడ్డాయి: టీడీపీ

విశాలాంధ్ర-గాలివీడు: ప్రజా వ్యతిరేక పాలన అందిస్తున్న జగన్ ప్రభుత్వానికి చరమగీతం పాడే రోజులు దగ్గరపడ్డాయని మాజీ ఎమ్మెల్యే రాయచోటి నియోజక వర్గం టిడిపి ఇంచార్జ్ ఆర్ రమేష్ కుమార్ రెడ్డి, రాజంపేట పార్లమెంటరీ టిడిపి అభ్యర్థి సుగవాసి సుబ్రహ్మణ్యం లు పేర్కొన్నారు. ఆదివారం వారు గాలివీడు మండల కేంద్రంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ అనే కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధిలో చాలా వెనకబడి ఉన్నదని దీనికంతటికి కారణం వైసీపీ ప్రభుత్వం అవలం బించే విధానాలేనని దుయ్యబట్టారు.రాష్ట్రంలో అవినీతి , అక్రమాలు పెరిగిపోయాయని, ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు. ఈప్రభుత్వంలో అన్ని వర్గాల వారు అన్యాయానికి గురవుతు న్నారని తెలిపారు. ఆఖరికి ఐఏఎస్ వంటి అత్యున్నత హోదా కలిగిన ఉద్యోగస్తులు కూడా ఉద్యోగాలను పోగొట్టు కుంటున్నారని తెలిపారు.వైకాపా నాయకుల మాటలు విని బోగస్ ఓటర్ కార్డుల విషయంలో అన్నమయ్య జిల్లా కలెక్టర్ ను కేంద్ర ఎన్నికల కమిషనర్ సస్పెండ్ చేయడం వైకాపా నాయకుల అవినీతి అక్రమాలకు నిదర్శనమని పేర్కొన్నారు. ఉద్యోగస్తులు తమ ఉద్యోగ ధర్మాన్ని కాపాడుకోవాలని విచ్చ లవిడిగా అధికార దుర్వినియో గానికి పాల్పడితే ఉద్యోగాలు పోగొట్టుకుంటారని హెచ్చ రించారు. వైసిపి ప్రభుత్వం ఈ ప్రభుత్వం ఒక పక్క విద్యుత్ ఛార్జీలను పెంచుతూ మరొక పక్క నిత్యవసరాల ధరలను పెంచడంతో సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులకు ఏడాదికి ఒక్కొక్కరికి రూ.20 వేల రూపాయలు మహిళలకు సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా అందించడం తోపాటు నెలకు రూ.1500 రూపాయలు కుటుంబంలోని ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15000 నిరుద్యోగులకు నెల కు రూ.3000 రూపాయలు అందివ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో, మాజీ ఎంపీపీ వెంకటనారాయణ రెడ్డి,రాజంపేట పార్లమెంటరీ ఉపాధ్యక్షులు మందపాటి రవీంద్రబాబు, పూలకుంట సర్పంచ్ పార్థసారధి రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు లక్ష్మయ్య, మాజీ వైస్ ఎంపీపీ మోపూరి రమణయ్య, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి గాజులు ఖాదర్బాషా ,మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మాజీ జడ్పిటిసి నర్సారెడ్డి, రాయచోటి రూరల్ అధ్యక్షులు మురికినాటి సుబ్బారెడ్డి ,టిడిపి నాయకులు శ్రీకాంత్ రెడ్డి, కదిరి నాయుడు, ప్రభాకర్ రెడ్డి, రెడ్డప్ప రెడ్డి, శివప్ప నాయుడు,బండి అనీల్ రెడ్డి, పాల్గొన్నారు.

విద్యుత్ ఉపకరణాల అందజేత

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణ పరిధిలోని 4 వ వార్డు పరిధిలో ఆది వారం విద్యుత్ ఉపకరణాలను ఉచితం గా అందజేశారు నాలుగో వార్డులో వీధి దీపాల సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడకూడదు అనే ఆలోచన తన సొంత ఖర్చుతో 4 వ వార్డ్ కౌన్సిలర్, జే సి యస్ ఇంఛార్జి పార్నపల్లి కిషోర్ 25 వేల రూపాయల విలువ చేసే వీధి దీపాల విద్యుత్ ఉపకరణాలు అయిన కేబుల్ వైర్ ,స్విచ్ లు, ఎల్ఇడి లైట్లు, క్లాంప్‌లు, పైప్ లను సచివాలయం లైన్ మెన్ శంకర్ రెడ్డికి అందజేశారు. కిశోర్ మాట్లాడుతూ ఏదైన సమస్య ఉంటే వాటిని వైసీపీ మున్సిపల్ ఇన్ ఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, అలాగే ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డిల దృష్టి కి తీసుకెళ్ళి పరిష్కరిస్తానని తెలిపారు. కౌన్సిలర్ ప్రజా సమస్యల పై స్పందిస్తున్న తీరును చూసి ఆ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

జాతీయస్థాయి మార్షల్ ఆర్ట్స్‌లో శ్రీ చైతన్య విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర –రాజంపేట: నగరంలోని శ్రీ చైతన్య అకాడమీ జూనియర్ కళాశాలలో ఎంపీసీ ప్రథమ సంవత్స రం చదువుతున్న వై.లోక నితిన్ కుమార్ రెడ్డి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీ నుండి 16వ తేదీ వరకు న్యూఢిల్లీలోని త్యాగరాజ స్పోర్ట్స్ స్టేడియం నందు జరిగిన జాతీయస్థాయి టాంగ్ టా పోటీలలో పోటీలలో పాల్గొని ప్రతిభ చాటాడని శ్రీ చైతన్య అకాడమీ కళాశాల కరస్పాండెంట్ మల్లికార్జున్ తెలియజేశారు. తమ కళాశాల విద్యార్థి ఆంధ్ర ప్రదేశ్ జట్టు నుంచి జాతీయ స్థాయిలో పాల్గొని ప్రతిభ చాటడం తమ కళాశాలకే గర్వకారణమని మల్లికార్జున అన్నారు. కోచ్ కొన్నిపాటి వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థి తల్లిదండ్రులు, కళాశాల యాజమాన్యం సహకారంతో తమ క్రీడాకారుడు లోక నితిన్ కుమార్ రెడ్డి మార్షల్ ఆర్ట్స్ లో రాణిస్తున్నాడని తెలిపారు. గత నెల రైల్వే కోడూరు లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని అతను విజయం సాధించి జాతీయస్థాయికి అర్హత సాధించి న్యూఢిల్లీలో జాతీయ స్థాయిలో పాల్గొనడం జరిగిందని వివ రించారు. ఇలాంటి విజయాలు మరెన్నో సాధించి తన తండ్రి నాగిరెడ్డి, కళాశాల యాజమాన్యానికి పేరు ప్రతిష్ట లు తీసుకురావాలని ఆకాంక్షించారు.